


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 08-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 128 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## విపక్షాల ఐక్యత
# మహా కల్తీ సర్కారు

ప్రజలెవరూ దానిని కోరుకోరు

విపక్షాల ఐక్యతపై ప్రధాని వ్యాఖ్యలు

వాయుసేన బలోపేతం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు

ప్రధాని నరేంద్ర మోదీ



దిల్లీ: విపక్షాల ఐక్యతపై ప్రధాని మోదీ తనదైన శైలిలో స్పందించారు. 23 పార్టీలు ఏకమవ్వడాన్ని మహా కల్తీగా అభివర్ణించారు. అలాంటి సర్కారును ఎవరూ కోరుకోరన్నారు. అలాంటి సర్కారు వస్తే ఏమవుతుందో ప్రజలకు తెలుసన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని ధీమా వ్యక్తంచేశారు. వ్యవస్థలను నాశనం చేస్తున్నామంటూ తనను విమర్శిస్తున్న పార్టీలు అదే క్రమంలో దేశాన్ని కూడా ద్వేషిస్తున్నాయంటూ మండిపడ్డారు. రఫేల్ అంశంపైనా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. వాయుసేన బలోపేతం ఇష్టంలేక ఆ పార్టీ వివాదం చేస్తోందని విమర్శించారు. తరువాయి 2లో..

## లోక కల్యాణార్థం
# అష్టబంధన మహాకుంభాభిషేకం

- 10 నుండి 14వ తేదీ వరకు కల్యాణ వేడుకలు
- రాజశ్యామల దేవాలయ జీర్ణోద్ధరణ.. శిలాలయ నిర్మాణం
- హాజరుకానున్న టి-సీఎం చంద్రశేఖరరావు, యుపి సీఎం యోగిఆదిత్యనాథ్ పలువురు అధికార, అనధికార, రాజకీయ ప్రముఖుల రాక
- మహాకుంభాభిషేకానికి పవిత్ర పుణ్య నదీ జలాల సేకరణ
- శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వెల్లడి



విశాఖపట్నం: లోకకల్యాణార్థం దేశం సుభిక్షంగా ఉండాలనే సత్సంకల్పంతోనే అష్టబంధన మహా కుంభాభిషేక మహోత్సవం, రాజశ్యామలా యాగం తలపెడుతున్నామని షణ్మతస్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు తెలియజేశారు. ఈ విషయమై విశాఖ శ్రీ శారదాపీఠ పీఠప్రాంగణంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మహాస్వామి వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేది ఆదివారం నుండి 14వ తేదీ గురువారం వరకు అష్టబంధన మహాకుంభాభిషేకం అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తునట్లు తెలిపారు. ఇటువంటి మహత్తర కార్యక్రమానికి వివిధ రాష్ట్రాలనుండి వేదపండితులు తరలి రానున్నారు. సుమారు 150మంది ఋత్విక్కులచే ఈ మహాక్రతువు 10వ తేదీన గణపతి పూజతో ప్రారంభం కానున్నదని తెలిపారు. విశాఖ శ్రీ శారదాపీఠం అధిష్టాన దేవత అయినటువంటి శ్రీ శారదా స్వరూప రాజశ్యామల దేవాలయమును జీర్ణోధరణలో భాగంగా పురాతనంగా ఉన్న తరువాయి 4లో..



## అమరావతి అభివృద్ధికి
# మచిలీపట్నం పోర్టు నిర్మాణం

### జనంలో ప్రాచుర్యం కోసం జగన్ కోడికత్తి డ్రామా
### ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

మచిలీపట్నం: మచిలీపట్నం పోర్టు నిర్మాణాన్ని రూ.12వేల కోట్ల వ్యయంతో చేపడుతున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలో నూతన పోర్టు పనులను ప్రారంభించిన సందర్భంగా తరువాయి 2లో..

# ఏపీ సర్కార్ మరో సంచలన నిర్ణయం

### సమైక్యాంధ్ర ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత

అమరావతి: ఏపీ సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఉద్యమకారులపై నమోదైన కేసులన్నీ ఎత్తివేసింది.

కేసులు ఎత్తివేస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశించింది.

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులను ఎత్తివేసే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఏఆర్ అనురాధ.. డీజీపీకి సూచించింది.

## పోలీసులు, మావోయిస్టులకు
# భీకర ఎదురుకాల్పులు

- 10 మంది మావోయిస్టులు మృతి
- కొనసాగుతున్న కాల్పులు
- బీజాపూర్ ఎస్పీ మోహిత్ గార్గ్ ధృవీకరణ



బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ అటవీ ప్రాంతం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. అబూజ్‌మడ్ ప్రాంతంలోని ఇంద్రావతి నది సమీపంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్తంగా చేపట్టిన ఈ ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు తరువాయి 2లో..

# ఏపీకిచ్చిన హామీలేమయ్యాయి?

బడ్జెట్‌లో ఏపీని పట్టించుకోలేదు

హామీల అమలుపై శ్వేతపత్రం విడుదలచేయాలి

ఎంపీ గల్లా జయదేవ్ ధ్వజం



దిల్లీ: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీల ఊసే లేదని, బడ్జెట్‌లో రాష్ట్రాన్ని అస్సలు పట్టించుకోలేదని ఎంపీ గల్లా జయదేవ్ ధ్వజమెత్తారు. ఏపీకిచ్చిన హామీలు, నెరవేర్చిన వాటిపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు లోక్‌సభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల దేశంలో నిరుద్యోగం పెరిగిందని జయదేవ్ అన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కచ్చితత్వం, జవాబుదారీ తనం లోపించిందని ఎద్దేవా చేశారు. ఏపీ పునర్విభజన చట్టంలోని 29 అంశాల్లో ఏపీకి న్యాయం జరగలేదన్నారు. దిల్లీని మించి రాజధాని కడతామని శంకుస్థాపనకు వచ్చినప్పుడు మోదీ చెప్పారని, తిరుపతి, నెల్లూరు సభల్లో ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు.

రైతులను ఆదుకుంటామంటూ చెప్పి రోజుకు రూ.17 ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని గల్లా విమర్శించారు. ఈ నాలుగేళ్లలో ఏపీలో సీఎం చంద్రబాబు రైతుల ఆదాయం రెట్టింపు చేశారన్నారు. రెండు కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి.. జీఎస్టీ, నోట్ల తరువాయి 2లో..




# రైతులకు ఆర్‌బీఐ కానుక

### హామీ లేకుండా వ్యవసాయ రుణాలు

ముంబయి: రైతుల సంక్షేమం కోసం ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో సరికొత్త పథకం తీసుకొచ్చారు. పేద రైతులకు పెట్టుబడి సాయం కింద ఏటా రూ.6000 అందజేయనున్నట్లు బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. తాజాగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ కూడా రైతులకు మరో కానుక అందిస్తోంది. హామీ అవసరం లేకుండా ఇచ్చే వ్యవసాయ రుణాల పరిమితిని రూ. లక్ష నుంచి రూ. 1.60లక్షలకు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆరో ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష తరువాయి 2లో..



# యాత్ర సినిమా విజయవంతం చేయాలని కోరుతూ ర్యాలీ




విశాఖపట్నం : ఎద ప్రజల ఆశాజ్యోతి, విద్యార్థుల హృదయాలలో చిరస్థాయిగా చెదరని ముద్ర వేసుకున్న దివంగత ముఖ్యమంత్రి డా॥వై.యస్.రాజశేఖర్‌రెడ్డి జీవిత చరిత్రను తెలియజేస్తూ "యాత్ర" సినిమా విడుదలకు సిద్ధమవుతున్న శుభ సంద ర్భంగా వై.యస్.ఆర్. స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీలో వై.యస్.ఆర్.విగ్రహానికి పూలదండవేసి అనంతరం ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు మాట్లాడుతూ పేద-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించటం కోసం ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108 లాంటి బృహత్తర పథకాలు అమలుపరిచి, పేదల హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న వ్యక్తి, అటువంటి మహోన్నత వ్యక్తి జీవిత చరిత్రను "యాత్ర" సినిమా ద్వారా ప్రజలకు తెలియజేసినటువంటి నిర్మాత విజయబిల్లా, శశిదేవిరెడ్డి గారికి, దర్శకత్వం వహించినటువంటి మహి రాఘవ, హీరో మమ్ముట్టిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యాత్ర సినిమాను విద్యార్థు లంతా విజయవంతం చేయాలని కోరారు. వై.యస్.ఆర్.పథకాలు వై.యస్.జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం ఏ.యూ. ఇన్‌ఛార్జి మోహన్‌బాబు మాట్లాడుతూ పేదప్రజల కోసం వై.యస్.ఆర్. ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 లాంటి బృహత్తర పథ కాలు అందించిన రాజశేఖరరెడ్డి జీవిత చరిత్రను వివరించం అభినందనీయమని అన్నారు. వై.యస్.ఆర్. లక్షణాలున్నటువంటి వ్యక్తి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారు అని ఆయనకి అండగా విద్యార్థి లోకమంతా ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో వై.యస్.ఆర్. ప్రధాన కార్యదర్శి యస్.కుమారస్వామి, రాష్ట్ర కార్య దర్శులు కోటి రవికుమార్, ఎమ్.కళ్యాణ్, ఎమ్.సురేష్, విద్యార్థి నాయకులు సిహెచ్.క్రాంతికిరణ్, సాయిక్రిష్ణ, హరీష్, నిషేక్, అనిల్, భరత్, పవన్, శివ, విజయ క్రిష్ణ, వెంకటేష్, సంజయ్, అశోక్, అజయ్, అఖిల్, రామచైతన్య, సయ్యద్, ప్రకాశ్‌రెడ్డి మరియు అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం



శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

నర్సీపట్నం : స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా నర్సీపట్నం ఏబిఎం కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్2 ఆధ్వర్యంలో దుగ్గాడ, శ్రీరాంపురం గ్రామంలో బడి, గుడి పరిస రాలలో ఎన్ఎస్ఎస్ వాలం టీర్లచే శ్రమదాన కార్యక్రమం నిర్వ హించారు.

ఇందులో భాగంగా గ్రామవీధుల కిరు వైపులా మొక్కలు నాటారు. పరిస రాలు పరిశుభ్రతకై గ్రామ స్థులకు అవగాహన కల్పిస్తూ 50 మంది ఎన్ఎస్ఎస్ వాలం టీర్లచే ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.సత్య నారాయణ, ఎవి.రమణా చార్ల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

# నానాటికి పెరుగుతున్న గుండెజబ్బులు : వైద్యుల ఆవేదన

విజయనగరం: పట్టణ, గ్రామీణప్రాంతాల్లో రోజురోజుకు కేన్సర్ మహమ్మారి విజృంబిస్తున్నాదని, ప్రాథిమిక దశను దాటిన తర్వాత రోగులు వచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ప్రముఖ వైద్యులు , రోటరీక్లబ్ విజయనగరం అధ్యక్షులు మంచు కుమారస్వామి అన్నారు. గురువారం ఒక ప్రేటు హెూటల్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాటట్లాడారు. ఈ నేపథ్యంలో గుండె జబ్బులు, కేన్సర్ వ్యాధులపై ఒక అవగాహన కల్పించేందుకు...వారకి ఉచిత వైద్య, ఆరోగ్య తనిఖీలు చేసేందుకు రోటరీ కృషిచేస్తుందని అన్నారు. ఈనెల 10వ తేదీ విజయనగరం మెసానిక్ టెంపుల్‌లో ఉచిత మెగా కేన్సర్ మరియు గెండె వైద్య శిబిరం (స్క్రీనింగ్) నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ప్రముఖ ఇంటర్ నేషనల్ కార్డియాలజిస్టు ప్రకాష్ చంద్ రాణా మాట్లాడుతూ ఇరవై ఒక్క ఏళ్ళు దాటిన మహిళ తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకుంటే మహిళలకు వచ్చే రొమ్ము, తదితర సమస్యలను ముందుగానే గుర్తించి వైద్య సహాయం అందిచగలమని అన్నరు. అలాగే 40 ఏళ్ళు వచ్చే సరికి ప్రతి వ్యక్తి ఈ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని నోటు, ఊపిరితిత్తులు, గుండె జబ్బులు ఎడ్వాన్స్ స్టేజ్‌లో ఉండగానే చికిత్స చేయటానికి వీలుంటుందని తెలిపారు. వైద్యులు ఎం.పి.ఎస్.చంద్రకళ్యాణ్, సి.హెచ్.మహేష్, వి.సుబద్ర, ఎం.చంద్రకుమారి, ఎం.జ్యోతి వైద్యశిబిరంలో తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. రోటరీక్లబ్ విజయనగరం, తిరుమల హాస్పటల్, మహాత్మాగాంధి కేన్సర్ హిస్పటల్(విశాఖ) సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# స్వచ్ఛభారత్‌తో ఒక అడుగు ముందుకు

**- పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ మెహర్‌బాబు**




విజయనగరం: స్వచ్ఛ భారత్‌తో ఒక అడుగు ముందుకు వేయాలని పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ మెహర్‌బాబు అన్నారు. కేంద్ర సమాచార ప్రసారశాఖ రీజనల్ అవుట్ రీచ్‌బ్యూరో, తెలుగుభాషా పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ మిషన్ ప్రాధాన్యతను తెలియచేస్తూ ఏర్పాటు చేసిన ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ పూజ్య బాపూజీ స్వరాజ్యం కంటే స్వచ్ఛతే దేశానికి తక్షణ అవసరమని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దానిని నిజం చేసే విధంగా నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కంటోన్మెంట్ నుండి స్థానిక రహదారులు భవనాలు అతిథిగృహం వరకు జరిగిన భారీ ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. అనంతరం గురజాడ పాఠశాలలో స్వచ్ఛభారత్‌లో భాగంగా మొక్కలను జిల్లా జలయాజమాన్యశాఖ ప్రాజక్టు డైరక్టర్ బి.రాజగోపాల్‌తో కలసి మొక్కలు నాటి వాటి మొక్కలను పరిరక్షించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా మెహర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణ, శుభ్రత విషయంలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపు మేరకు చేతులు పరిశుభ్రపరుచుకుని పలు వ్యాధుల బారిన పడకుండా తమను తాము యువత పరిరక్షించుకోవాలని కోరారు. జాతిపిత మహాత్మాగాంధీ స్వయంగా పరిశుభ్రత కోసం పాటుపడి నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచారని, అదే స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వచ్ఛభారతావని నిర్మాణానికి ఎనలేని కృష చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ ర్యాలీలో రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో సహాయ సంచాలకులు శ్రీనివాస మహేష్, సమితి వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ ఎం.వి.ఆర్.కృష్ణాజీ తదితరుల పాల్గొన్నారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

'e' Procurement Tender Notice No.07/2018-19/EE-AKP(WS)/DB-III, Dt:06-02-2019

| | | |
|---|---|---|
| 01. | Number of Works | : 2 Nos |
| 02. | Value of Works(ECV) | : Rs.11.07 Lakhs |
| 03. | Down Load Starting Date | : 07-02-2019 @ 2.00 PM |
| 04. | Down Load Ending Date | : 21-02-2019 @ 3.00 PM |
| 05. | Last date of Bid submission | : 21-02-2019 @ 4.00 PM |
| 06. | Date of Opening of Tender | : 21-02-2019 @ 4.01 PM |

Note: For any other details required in respect of above tender notice, please contact EE-AKP(WS) before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in.

EE-AKP(WS)


# స్వచ్ఛభారత్‌ను సాకారం చేద్దాం

**పోస్ట్ మాస్టర్ జనరల్ ఎం.వెంకటేశ్వర్లు**




విజయనగరం: జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న స్వచ్ఛభారత్‌ను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరి ఆలోచనా విధానంలో మార్పు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పోస్ట్ మాస్టర్ జనరల్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ రీజనల్ ఔట్ రీచ్ బ్యూరో, తెలుగుభాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా స్వచ్ఛభారత్ మిషన్‌పై గురజాడ పాఠశాల సమావేశమందిరంలో జరిగిన ప్రత్యేక సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్‌కోసం ఏటా 60 వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, పారిశుద్ధ్యము, బహిరంగ మలవిసర్జన, స్వచ్ఛత విషయాలలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని హర్షం వ్యక్తం చేసారు. జాతీయ స్థూల ఉత్పత్తిలో పారిశుద్ధ లోపం కారణంగా 6.4. శాతం అదనపు నిధులు ఖర్చులు చేయాల్సి వస్తోందని ఆయన అన్నారు. పరిశుభ్ర వాతావరణం, పారిశుద్ధ్యం సాధించడం ద్వారా తలసరి ఆదాయం ఏడాదికి ప్రతి ఒక్కరికీ 6 వేల రూపాయలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన రీజనల్ ఔట్ రీచ్ బ్యూరో సహాయ సంచాలకులు శ్రీనివాస మహేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా 37 శాతం ఉన్న పారిశుద్ధ్యం 77 శాతానికి చేరుకోవడం శుభ పరిణామమని అన్నారు. జిల్లా జలయాజమాన్యశాఖ ప్రాజక్టు డైరక్టర్ బి.రాజగోపాల్ మాట్లాడుతూ సమాజంలో మార్పు కోరుకుంటున్న ప్రతీ ఒక్కరూ ఆ మార్పుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ యువత సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం గావించారు. ఈ సదస్సులో పోస్టల్ శాఖ అసిస్టెంట్ శాఖ ఎ.పాండా, సమితి వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్, జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ, గోటేటి హిమబిందు, ఎం సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఏసిగా అన్నపూర్ణమ్మ నియామకం

విజయనగరం : ఉత్తరాంధ్ర కల్పవల్లిశ్రీశ్రీశ్రీపైడితల్లమ్మ దేవస్థానానికి టి.అన్నపూర్ణమ్మ అసిస్టెంట్ కమీషనర్ నియమితులైయ్యారు. ఆమె ఇంతవరకూ సింహాచల దేవస్థానంలో సూపరింటెండెంట్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించి పదోన్నతిపై విజయనగరం విచ్చేసి గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ స్థానంలో ఉన్న అసిస్టెంట్ కమీషనర్ ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న పి.ఎ.వి.ఎ.ఎస్.భానూరాజు బదిలీపై విశాఖపట్నం వెళ్ళారు.

## రమాభాయి సేవలు చిరస్మరణీయం: అంబేద్కర్ పోరాట సమితి

విజయనగరం: త్యాగానికి నిలువెత్తు మాతా రమాభాయి అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి గోకా రమేష్ బాబు అన్నారు. గురువారం స్థానిక జిల్లా గ్రంధాలయంలో అంబేద్కర్ జీవిత సహచరి రమాభాయి 122 జయంతి వేడుకలు సమితి ఘనంగా నిర్వహించిది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తొమ్మిదవ యేటలో అంబేద్కర్ జీవిత భాగస్వామిగా వచ్చి సుమారు 36 ఏళ్ళు ఒంటరిగా జీవనపోరాటం చేవారని...అంబేద్కర్ విద్య కోసం నిరంతరం శ్రమిస్తూ..కుటుంబభారాన్ని తానే మోసేవారని తెలిపారు. విజయనగరం జిల్లా అభివృద్ధి వేదిక కన్వీనర్ పి.షణ్ముకరావురావు మాట్లాడుతూ ఏనాడూ అంబేద్కర్‌కు తన కష్టాలు చెప్పుకోలేదని..తాను చేస్తున్న ఉద్యమాలకు బాసటగా నిలిచారని అన్నారు. ఎవరి సహాయం అర్థించలేదని, ఎవరిచ్చన తిరస్కరించేవారని తెలిపారు.

పిల్లలందరూ ఆనారోగ్యంతో ఉన్నా ధైర్యంగా పరిస్థితి నెట్టుకొచ్చారని అయితే తన ప్రాణసమానమైన తొలిసంతానం రమేష్ మృతితో కృంగిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలోదళిత హక్కుల పోరాట సమితి విజయనగరం, గరివిడి, నెల్లిమర్ల,ఎస్.కోట నియోజకవర్గ కన్వీనర్లు గట్లు రవి, కంచుమూర్తి గౌరీశంకర్, శీరాల పెంచటయ్య, మహిళా నేత ఏ. సంతోషి తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## విపక్షాల ఐక్యత మహా కల్తీ సర్కారు

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో చర్చ సందర్భంగా ప్రధాని సుదీర్ఘంగా మాట్లాడారు. ప్రజలకు నీతివంతమైన పాలన అందిస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో ఆరోగ్యకరమైన పోటీ ఉంటుందని భావిస్తున్నామని చెప్పారు. తొలిసారి ఓటు వేసే యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

దేశాన్ని ద్వేషిస్తున్నారు..

రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తున్నారని నాపై విమర్శలు చేస్తున్నారు. ప్రతిపక్షాలు అన్నాక విమర్శలు చేయడం సహజం. మోదీని విమర్శించే క్రమంలో దేశాన్ని ద్వేషిస్తున్నారు. ఖర్గే చేసిన విమర్శలు దొంగే.. దొంగ దొంగ అన్నట్లుగా ఉంది. లండన్ వెళ్లి భారత ప్రభుత్వంపై విమర్శలు చేయడం సమంజసమా? సమస్యలు, సవాళ్లకు ఎదురు నిలిచాం. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాం. మేం వ్యవస్థలను నిర్వీర్యం చేశామనేది అవాస్తవం. దేశ సైనికుల పట్ల కాంగ్రెస్ పార్టీ అగౌరవ వ్యాఖ్యలు చేసింది. రాజకీయాల కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు. న్యాయవ్యవస్థలో మేం ఎక్కడా జోక్యం చేసుకోవడం లేదు. న్యాయవ్యవస్థను భయపెట్టేలా కాంగ్రెస్ పార్టీనే వ్యాఖ్యలు చేస్తోంది. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనతో మా ఐదేళ్ల పాలనను పోల్చి చూడండి. వారు 55 ఏళ్లలో అధికారం కోసం పాకులాడితే.. మేం 55 నెలలూ దేశం కోసం పనిచేశాం.

హక్కులు కాలరాసింది మీరు కాదా?

కాంగ్రెస్‌కు నిజాలు ఒప్పుకునే అలవాటు లేదు. నెహ్రూ, ఇందిర హయాంలో కేరళ, బెంగాల్‌లో హక్కులను కాలరాశారు. ఆర్టికల్ 352ను కాంగ్రెస్ పార్టీ అనేక సార్లు ప్రయోగించింది. కేరళలో మొట్టమొదట కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలదోసింది కాంగ్రెస్ పార్టీనే. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూడా అలాగే కూలదోశారు. ఈ నాలుగున్నరేళ్లలోనే ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. 11వ స్థానంలో ఉన్న భారత్ ఆరో స్థానానికి చేరితే విపక్షం ఎందుకు బాధపడుతోంది. బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేశాం. దోపిడీదారులు దేశాన్ని దోచుకుంటుంటే కాంగ్రెస్ చూస్తూ కూర్చుంది. అవినీతిపరులపై చర్యలు చేపట్టేందుకు మేం వెనుకాడేది లేదు.

అందుకే రఫేల్‌పై వివాదం..

దేశ రక్షణకు ప్రాణాలర్పించే సైన్యం కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలకైనా సిద్ధం. సైన్యం యుద్ధ సామర్థ్యం పెంచేందుకు మేం అన్ని చర్యలూ తీసుకుంటున్నాం. సైన్యానికి నాణ్యమైన ఆయుధ సంపత్తి అందించాం. భారత వాయుసేన బలోపేతం కావడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు. అందుకే రఫేల్ అంశాన్ని ఆ పార్టీ వివాదం చేస్తోంది అని మోదీ విరుచుకుపడ్డారు.

## అమరావతి అభివృద్ధికి మచిలీపట్నం పోర్టు నిర్మాణం

ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ... రెండేళ్లలో పోర్టు నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. అమరావతి అభివృద్ధికి మచిలీపట్నం పోర్టు ఎంతో దోహదపడుతుందన్నారు. పోర్టు ప్రాంతం ప్రకృతి విపత్తుల బారిన పడకుండా ఇంజినీర్లు పెద్దరాతి కట్టడం నిర్మిస్తారని వివరించారు. పోర్టు నిర్మాణం పూర్తయితే కృష్ణా జిల్లా ప్రజలు ఎక్కడికీ వెళ్లాల్సిన పనిలేకుండా జిల్లాలోనే పరిశ్రమలు ఏర్పాటవుతాయన్నారు.

గోదావరి, కృష్ణా నదులను అనుసంధానించాలని సంకల్పించి నెరవేర్చా. ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నేను కష్టపడుతుంటే ప్రతిపక్షం అడ్డుకుంటోంది. కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నందుకు తెదేపా నేతలపై ఈడీ, ఐటీ దాడులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో కోడికత్తి పార్టీ కొత్త తరహా నాటకం మొదలుపెట్టింది. జనంలో ప్రాచుర్యం కోసం కోడికత్తితో జగన్ దాడి చేయించుకున్నారు. డ్వాక్రా, మెప్మా... నా మానస పుత్రికలు. తెదేపా కంటే ఎక్కువగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన పార్టీ మరేదీ లేదు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. రైతులకు రూ.24వేల కోట్ల మేర రుణాలు మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాది. జవాబుదారీతనంతో ప్రజలకు పారదర్శక పాలన అందిస్తున్నాం. రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులంతా లక్షాధికారులు, కోటీశ్వరులు అయ్యారు. ఈ ప్రాంత రైతులు కూడా సహకరిస్తే వారి కంటే ఎక్కువ అభివృద్ధి చెందుతారు అని సీఎం వివరించారు.

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణ, శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీసులు, మావోయిస్టులకు భీకర ఎదురుకాల్పులు

హతమయ్యారు. ఎన్‌కౌంటర్‌ను బీజాపూర్ ఎస్పీ మోహిత్ గార్గ్ ధ్రువీకరించారు. ఘటనాస్థలం నుంచి 11 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. భైరాంగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఇంద్రావతి నది సమీపంలోని అబూజ్‌మడ్ ప్రాంతంలో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో జవాన్లపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతాదళాలు ఎదురుకాల్పులు జరిపి 10 మంది మావోయిస్టులను మట్టుబెట్టాయి. ప్రస్తుతం కాల్పులు కొనసాగుతున్నాయి. చనిపోయిన మావోయిస్టుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని పోలీసులు చెబుతున్నారు.

## రైతులకు ఆర్‌బీఐ కానుక

నిర్ణయాలను ఆర్‌బీఐ గురువారం ప్రకటించింది. ఈ సందర్భంగా వ్యవసాయ రుణాల అంశాన్ని ప్రస్తావించింది. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న పెట్టుబడి వ్యయాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి హామీ లేకుండా ఇచ్చే వ్యవసాయ రుణాల పరిమితిని రూ. 1.6లక్షల వరకు పెంచుతున్నాం. చిన్న, సన్నకారు రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఆర్‌బీఐ పేర్కొంది. దీనిపై త్వరలోనే అన్ని బ్యాంకులకు నోటీసు జారీ చేయనుంది. హామీ రహిత వ్యవసాయ రుణాల పరిమితిని రూ. లక్ష వరకు పెంచుతూ 2010లో ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది.

## ఏపీకిచ్చిన హామీలేమయ్యాయి?

రద్దుతో ఉన్న ఉద్యోగాలను పోగొట్టారని అన్నారు. ఐదేళ్ల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు చివరి బడ్జెట్‌లో ఏవో తాయిలాలు ప్రకటించారని విమర్శించారు. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు.

# యనమల, విష్ణుకుమార్ రాజు మధ్య ఆసక్తికర చర్చ



అమరావతి: ఏపీ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, భాజపా నేత విష్ణుకుమార్ రాజు మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. రెండు పార్టీల పొత్తులపై ఇరువురి నేతల మధ్య కాసేపు మాటకు మాట నడిచింది. సభలో సామాజిక సాధికారత, సంక్షేమం, మానవ వనరుల అభివృద్ధిపై గురువారం జరిగిన చర్చ సందర్భంగా ఇది చోటుచేసుకుంది.

2014లో తెలుగుదేశం పార్టీ, పవన్ కల్యాణ్ సాయంతో తానిక్కడ కూర్చోగలిగానని, మొదట్లో తెదేపాతో కలిసే వెళ్లినా ఇప్పుడు బయటకు వచ్చామని విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యానించారు. ఎన్డీయే నుంచి తెదేపా బయటకు వచ్చిందో.. తెదేపాను ఎన్డీయే బహిష్కరించిందో తనకు తెలీదన్నారు. వైకాపా శాసనసభ్యులను తీసుకుని తెదేపా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందని ఎద్దేవా చేశారు. దీనిపై మంత్రి యనమల స్పందిస్తూ తెదేపాను ఎవరూ బయటకు పంపించలేరని, భాజపా తీరు నచ్చకే తాము బయటకు వచ్చామన్నారు. భాజపాను వదిలేసి వచ్చామని, ఒకరకంగా చెప్పాలంటే భాజపాతో విడాకులు తీసుకున్నామని చెప్పారు. వైకాపాకు మోదీ కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. వైకాపా తరఫున విష్ణుకుమార్ రాజు వకాల్తా పుచ్చుకున్నారని విమర్శించారు. వైకాపా, భాజపా కుట్రలను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా తమ పోరాటం సాగుతుందని యనమల అన్నారు.

# అనిశాకు చిక్కిన మరో అవినీతి అధికారి

కర్నూలు: మరో అవినీతి అధికారి అనిశా వలకు చిక్కాడు. కర్నూలు వ్యవసాయ శాఖ జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గొల్లా రాజేష్ ఇంట్లో అనిశా అధికారులు దాడులు చేశారు.

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై కర్నూలు నగరానికి సమీపంలోని వెంకాయపల్లిలో ఉన్న రాజేష్ ఇంటితో పాటు బంధువుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. కర్నూలులో రెండు చోట్ల, నందికొట్కూరు, హైదరాబాద్‌లో అనిశా తనిఖీలు జరిగాయి. సోదాల్లో ఆస్తుల పత్రాలతోపాటు అరకిలో వెండి, అరకిలో బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు రూ.కోటిన్నరకు మించిన సంబంధించిన ఆస్తులు గుర్తించినట్లు అనిశా డీఎస్పీ జయరామరాజు తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

## చట్టం చిక్కుల్లో విద్యార్థులు

గంపెడు ఆశలతో అమెరికాకు వెళ్ళిన వందలాది మంది మన దేశ విద్యార్థులు చట్టం చిక్కుల్లో చిక్కుకొని విలవిలలాడటం విషాదకరం. చట్టాన్ని అతిక్రమించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థుల్లో తెలంగాణ వారు కూడా భారీ సంఖ్యలో ఉన్నారు. చదువుకోవడానికి మాత్రమే అనుమతి పొందిన విద్యార్థులు, చదువు ముగిసిన తర్వాత స్వదేశం వెళ్ళకుండా, బోగస్ విద్యాసంస్థల్లో చేరి చట్టవిరుద్ధంగా కొనసాగుతున్నారనేది అమెరికా అధికారుల ఆరోపణ. ఈవిధంగా అక్రమంగా ఉంటున్నవారిని వల పన్ని పట్టుకోవడానికి అక్కడి అధికారులే ఒక బోగస్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసి, అందులో చేరినవారిని, చేర్పించినవారిని అరెస్టు చేస్తున్నారు. భారతీయ విద్యార్థుల ఫీజుల రూపంలో అమెరికాకు ఏటా ఆరు వందల కోట్ల డాలర్ల మేర ఆదాయం లభిస్తున్నది. అమెరికాకు భారత దేశంతో సౌహార్ద్ర సంబంధాలున్నాయి. భారతీయులు అమెరికా ఆర్థి క వ్యవస్థ బలోపేతానికి ఎంతో సేవలు అందించారు. ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులు కూడా విద్రోహులో, ఉగ్రవాదులో కారు. పొట్ట పోసుకోవడానికి వచ్చిన విద్యార్థులపై మానవీయంగా వ్యవహరించడం అమెరికా బాధ్యత. అమెరికాలో బోగస్ విశ్వవిద్యాలయాలున్న మాట నిజం. అటువంటివాటిలో కొందరు విదేశీ విద్యార్థులు చేరుతున్నదీ నిజమే. ఈ అక్రమ పోకడల ను మార్గాలను అరికట్టాలంటే, అమెరికా అధికారులు చేయాల్సింది ప్రమాణాలు లేని విశ్వవిద్యాలయాలను అరికట్టడం. నిబంధనలను కఠినంగా అమలుచేయడం. కానీ బోగస్ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి విద్యార్థులను ప్రలోభపెట్టి, శిక్షించడం ఎంతవరకు నైతికమనే ప్రశ్న తలెత్తుతున్నది. అమెరికాలో చట్టానికి చిక్కిన విద్యార్థులు తప్పు తెలిసి చేసినా ఏ పరిస్థితుల్లో చేశారనేది కూడా పరిగణనలోకి తీసుకోవాలె. సాధారణంగా అమెరికాకు భారతీయ విద్యార్థులు రుణం తీసుకొని వెళ్తారు. రెండేండ్ల చదువు తర్వాత ఉద్యోగానికి అనుమతి లభిస్తుందో లేదో తెలువదు. తీరా ఉపాధి వీసా లభించకపోతే మరో రెండేండ్ల కోర్సులో చేరి అక్కడే కొనసాగుతారు. ఫీజుల కోసం, బతుకడానికి కష్టాలు మొదలవుతాయి. ఇవన్నీ తమను ప్రేమతో పెంచిన తల్లిదండ్రులకు కూడా చెప్పుకోలేని దయనీయస్థితి వారిది. కళాశాలలో చేరిన మొదటిరోజు నుంచే ఐచ్ఛిక ఆచరణాత్మక శిక్షణ (ఓపీటీ) లభించిందీ అంటే ఆ విశ్వవిద్యాలయంపై అనుమానం రావలిసిందే. కానీ అటువంటి విద్యాసంస్థ దొరుకడమే మహాభాగ్యంగా విద్యార్థులు భావిస్తారు. అక్కడి పరిస్థితిపై అందరికి పూర్తి అవగాహన ఉండదు. పల్లె నుంచి పట్నం పోయినా, అమెరికా తదితర దేశాలకు వెళ్ళినా వలసపోయిన వారి ఆలోచనాధోరణిపై తమకన్నా ముందువచ్చిన వారి అనుభవాల ప్రభావం ఉంటుంది. అమెరికా పాలకు లు తమకు చౌకగా శ్రమజీవులు కావాలనుకున్నప్పుడు, చట్ట విరుద్ధంగా ఉంటున్న వారిపట్ల, చదువుతూ ఉద్యోగాలు చేస్తున్న వారిపట్ల చూసీ చూడనట్టు వ్యవహరించారు. ఈ అనుభవాలె ఇక్కడినుంచి అనేకమంది యువతీ యువకులు అప్పుచేసి అమెరికా వెళ్ళడానికి ప్రేరణగా మారాయి. కానీ అమెరికా పాలకులు తమ అవసరం తీరిన తర్వాత నిబంధనలను కఠినంగా అమలుచేస్తున్నారు. ఈ విధానపరమైన మార్పు విద్యార్థుల నెత్తిపై పిడుగుపాటుగా మారింది. తల్లిదండ్రులు ఎంతో ప్రయాసపడి అమెరికాకు పంపిస్తే, ఉత్త చేతులతో తిరిగిరావడం విద్యార్థులకు బాధగానే ఉంటుంది. కానీ మెడపట్టి గెంటుతున్నప్పుడు, గౌరవంగా తిరిగివచ్చి స్వదేశంలో కానీ మరో దేశంలో కానీ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించడమే ఉత్తమమైన మార్గమని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. అమెరికాలో దిక్కుతోచకుండా ఉన్న విద్యార్థులను ఆదుకోవడానికి టీఆర్ఎస్ అనుబంధ విభాగం, కొన్ని ప్రవాస సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమైనది. తెలంగాణ సమాజం కూడా వచ్చే విద్యార్థులకు నైతిక మద్దతు ఇవ్వాలె. తప్పయినా ఒప్పయి నా అమెరికా ప్రభుత్వం తన అవసరాలకు తగినట్టు తన విధానాలను అమలుచేస్తున్నది. కానీ మనం చేయవలసిందేమిటనేది కూడా ఆలోచించాలె. భారత ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులను ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి తన శక్తిమేర కృషిచేయాలె. ఈ సమస్యను ఇక్కడి తో వదిలేయకూడదు. కేంద్ర ప్రభుత్వం, భారతీయ సమాజం ఈ పరిస్థితులపై మరింత విస్తృత చర్చ జరుపాలె. ఒకప్పుడు వైద్యులు, ఆ తర్వాత ఇంజినీర్లు - ఇంకా భిన్నరకాల ఉన్నత విద్యావంతులను అమెరికా అవసరాలకు తగినట్టు తయారుచేయడం తప్ప మనకు గత్యంతరం లేదా అనేది నిపుణులు ఆలోచించాలె. యువతకు ఇతర దేశాలకు వెళ్ళవలసిన పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి?

## పోలవరము సందర్శనకు జిల్లా జడ్పిటీసిలు బృందం



పరవాడ : పోలవరము సందర్శనకు విశాఖపట్నంజిల్లా జడ్పిటీసీలు బృందము గురువారము సందర్శించారు. పరవాడ జిల్లా ప్రాదేశికసభ్యులు, ఉత్తమజిల్లాజడ్పిటిసి అవార్డుగ్రహీత పైలజగన్నాదరావు మాట్లడుతూ జిల్లాలో గల జడ్పిటీసీలు అందరూ పోలవరములో జరుగుతున్న అభివృద్ధికార్యక్రమాలును చూసేందుకు తరిలివెళ్ళామని అన్నారు.కేంద్రప్రభుత్వము సహకరించకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకశ్రద్ధ చూపి పోలవరాన్ని పూర్తిచేయిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమం లో జిల్లాలోగల జడ్పిటిసిలు అంధరూ పోల్గోన్నారు.

## సోమేశ్ కుటుంబాన్ని పరామర్శించిన గీతం ఛైర్మన్ శ్రీభరత్



ములగడ: 49 వార్డు తెలుగుదేశం అధ్యక్షులు మజ్జి సోమేశ్ తండ్రి మజ్జి రామారావు ఈనెల మూడో తేదీన స్వర్గస్తులైనారు వారి కుమారులైన మజ్జి సోమేష్ మజ్జి రమేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు గీతం విద్యా సంస్థల ప్రతినిధి భరత్ గురువారం పరామర్శించి అనంతరం సోమేశ్ తండ్రి మజ్జి రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు పరామర్శించిన వారిలో 45 వార్డు తెదేపా అధ్యక్షులు పిల్లా అచ్చా రావు కాకి పోలిరెడ్డి శ్రీ లక్ష్మి చింతలపూడి సత్యనారాయణ బర్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు

## కవి సమయం

### మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదనాన్నిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయులుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

కవిత రచన : సి . ప్రతాప్

## నిజాయితీగా పోరాడింది కాంగ్రెస్ పార్టీయే

### రాహుల్ ప్రధాని అయితే ఏపీకి హోదా వస్తుంది

### పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

అనంతపురం: 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని, ఏపీకి ప్రత్యేక హోదా సాధించి తీరుతామని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీలోగా అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు దరఖాస్తులు అందించాలని కోరారు. హోదా విషయంలో కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ ఉందని, నిజాయితీగా పోరాడిందని అన్నారు. ఏపీకి హోదా, విభజన హామీలు అమలు అయ్యేది, అవ్వకపోవడమనేది 2019 ఎన్నిలమీదే ఆధారపడి ఉందని రఘువీరా అన్నారు. రాహుల్ ప్రధాని అయితే ఇవన్నీ సాధ్యమని, అందుకు రాష్ట్రం నుంచి మద్దతు కావాలని ఆయన అన్నారు. ఇతర ఏ పార్టీలకు ఓటు వేసినా ప్రత్యేక హోదా రాదన్నారు. ఏపీకి ఇచ్చిన హామీలు తూ.చ. తప్పకుండా అమలు చేయాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రాఘువీరా అన్నారు.

# లోక కల్యాణార్థం అష్టబంధన మహాకుంభాభిషేకం



శ్రీ శారదాస్వరూప రాజశ్యా మల అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠ ఏర్పాట్లు



అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠ సందర్భంగా యాగశాల పనులను పర్యవేక్షిస్తున్న శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి

**మొదటి పేజి తరువాయి :**

సుధాలయమును (సిమెంటు) తొలగించి విమానాది స్థూపిపర్యంత శిలాదేవాలయమును (పునాదుల దగ్గిర నుంచి శిఖరం వరకు శిలతో) నిర్మాణము గావించి అమ్మవారిని పునఃప్రతిష్ఠగావిస్తునట్లు తెలిపారు. తెలిపారు. ఫిబ్రవరి 12వ తేదిన ఇరు తెలుగు రాష్టాలలో ఎక్కడా లేనటువంటి ఆరు ముఖాల షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి షణ్ముఖయాగం జరగుతుందన్నారు. అలాగే అదే రోజు సాయంత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి రథోత్సవం, అనంతరం శ్రీ వల్లీకళ్యాణం జరిపినట్లు తెలిపారు. మహాకుంభాభిషేకమనకు దేశములో గల సంగమ జలాలతో పాటుగా పుణ్య నదులైనటువంటి గంగా, యమునా, సరస్వతి, కృష్ణ, వృద్ధ గంగ అయినటువంటి గోదావరితోపాటు దేశ సరిహద్దులైన కార్గిల్, లాధాక్ వంటి ప్రాంతాలలో పీఠం ఉత్తరపీఠాధిపతి అయిన బాలస్వామి వారం రోజులపాటు తపస్సు చేసి ఇన్స్, జన్సార్ వంటి నదీ జలాలు మరియు కుంభమేళ జరుగుతున్న త్రివేణి సంగమ జలాలను కూడా ఇప్పటికే సేకరించటం జరిగినదన్నారు. అసలు అటువంటి నదీజలాలను చూస్తేనే పుణ్యం, అలాంటిది వాటిని కేవలం కుంభాభిషేకమునకు సేకరించామని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వర్ణ శారదా మాతకు స్వయంగా నిత్య పీఠ పూజ చేస్తునట్లు తెలిపారు. అనంతరం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 14న ఉదయం 8.31 నిలకు శ్రీ శారదాస్వరూప రాజశ్యా మల అమ్మవారికి మరియు మహారాజ గోపురమునకు అష్టబంధన మహాకుం భాభిషేకం జరుగు తుందన్నారు. మధ్యాహ్నం 10.30 ని.లకు మహాపూర్ణాహుతి అనంతరం 12.00 గంటలకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది. దేశంలో ఎక్కడా కూడా రాజశ్యామల దేవాలయం లేదని ప్రజలందరికి తెలుసు. అటువంటి దేవాలయ నిర్మాణం చేసి పునఃప్రతిష్ట జరుగుతుంది కాబట్టి ఋషికేశ్ నుంచి ఎంతో మంది మహనీయులు, మహాత్ములు, కర్ణాటక నుంచి ఆత్మజ్ఞానులు వచ్చి శంకరాచార్యులవారి యొక్క ప్రస్థానత్రయ భాష్యాన్ని పారాయణం చేయనున్నారని తెలిపారు. ఈ సందర్భముగా కుంభాభిషేకంలో పాల్గొనటుకు ఫిబ్రవరి 14వ తారీఖున తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ వస్తునట్లు ఇప్పటికే సమాచారము అందించినట్లు తెలిపారు. ఈ 5 రోజుల పాటు జరగబోయే మహాక్రతువులో ఎంతో మంది ఉన్నత అధికారులు, నాయకులు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొంటారన్నారు. ఉత్తరపీఠాధిపతి బాలస్వామి అధ్వర్యంలో ట్రస్టీలు డి.నరసింహారెడ్డి, ఎన్.సుబ్బారావు, శరత్ బాబు, ఆర్.శ్రీనివాస్, ధర్మాధికారి జి.కామేశ్వరశర్మ మరియు డా. బొగ్గ శ్రీను వంటివారు కార్యక్రమాలను దిగ్విజయంగా జరిపించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని స్వామి వారు తెలిపారు. శ్రీ మహా అష్టబంధన మహాకుంభాభిషేకానికి విచ్చేయుచున్న భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించామని శ్రీ చరణులు తెలిపారు.



నూతనంగా రూపుదిద్దుకుంటున్న శారదా పీఠం



తెలంగాణ సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదిస్తున్న శ్రీచరణులు (ఫైల్‌ఫొటో)



యుపీ సీఎం
యోగిఆదిత్యనాథ్ (ఫైల్‌ఫొటో)

## అప్పన్న దర్శనార్థమై వచ్చి గుండెపోటుతో భక్తుని మృతి



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మినరసింహస్వామి (అప్పన్న )దర్శనార్థమై వచ్చి సింహగిరిపై గుండెపోటుతో భక్తుడు మృతి. విజయవాడ రాజా రాజేశ్వరిపేట ప్రాంతానికి చెందిన ఏ తవిటిరాజు (50)తన కుటుంబముతో అప్పన్నధర్శ నార్థం గురువారం సింహగిరికి వచ్చారు స్వామికి తలనీలలు సమర్పించిన అనంతరం కేశ కండనశాల సమీపములో గల టాయిలెట్లోకి కాలకృత్యం తీసుకుందామని వెళ్లగా ఇంతలో గుండెపోటు రాగ వెంటనే స్పందించిన దేవస్థాన అధికారులు దేవస్థానం అంబులెన్సులో గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే గుండెపోటుతో మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు . ఈరోజు దక్షిణ నియోజకవర్గం 25వ వార్డులో పెర్రీ తీష్ఖుం కోటవీధి పరిసర ప్రాంతాల్లో పొల్యూషన్ కోసం వార్డు పర్యటన చేసిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కోలా గురువులు గారు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న 25 వ వార్డు ప్రెసిడెంట్ గారు 22 నోలు పోతు స్వామి 23 వ వార్డు ప్రెసిడెంట్ ఎక్స్. విజయ్ ఎక్స్.కార్పొరేటర్ ఆనందరావు అధికార ప్రతినిధి నాగభూషణ రావు కే ఆనంద మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 49వ వార్డులో రావాలి జగన్.. కావాలి జగన్..

ములగాడ: జీవీఎంసీ 49 వ వార్డు పరిధిలో గల ప్రకాష్ నగర్ లో సాయంత్రం రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది 49వార్డు అధ్యక్షులు పిలక రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో అభివృద్ధి కుంటి పడిందంటూ ఇదే విధంగా ఇప్పుడు ఇస్తున్న సంక్షేమ పథకాలలో జగన్ చేపట్టిన నవరత్నాలలో భాగమేనని నవరత్నాలకు చూసి వైఎస్ఆర్సీపీ కి ప్రజలు మరింత చెరువు అవుతున్న తరుణంలో వీటిని కాఫీకొట్టి తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నారని వీటిని రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మరని ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి చేశామంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని అవినీతి అంతా ఇక్కడే జరుగుతుందని ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని నమ్మరని అభివృద్ధి జరగాలంటే వైయస్సార్ పార్టీ తోనే సాధ్యమని పెన్షన్ల పేరుతో గృహ నిర్మాణాలు పేరుతో ప్రజలను మరింత తెలుగుదేశం ప్రభుత్వం మోసం చేస్తున్నారని మండిపడ్డారు అనంతరం మహిళలు అందరకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ సిపి నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ పిల్ల కన్నబాబు 48 వార్డు అధ్యక్షులు GVSN రాజు, బల్ల లక్ష్మణరావు, మళ్ళా ధనాలత, కొల్లి నూక రెడ్డి , ఆడవారి రామణబాబు, దాసరి రవి, నూనెల వెంకటరమణ, చట్టి నూకరాజు, పిలక మహేష్, పిలా అనంత్, అనంత, తదితరులు పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## యూత్ యంగ్ అధ్యక్షులుగా అనపర్తి సుదర్శన్



ములగాడ : మల్కాపురం హరిజనా కుటుంబానికి చెందిన అనపర్తి సుదర్శన్‌కు జాతీయ ఫోరమ్ విభాగం నుంచి ఇండ స్ట్రియల్ బెల్ట్ ఎస్‌సి యూత్ యంగ్ అధ్యక్షులుగా నియ మిస్తూ పై సంస్థ ఆల్ ఇండియా చైర్మన్ నెల్లిగురుదేవ్ జీ నియా మక పత్రాన్ని విడుదల చేసినట్లు జిల్లా యూత్ ఆర్గనైజింగ్ అధ్య క్షులు రాజ్ గౌడ్ తెలిపారు సుద ర్శన్ ఈ ప్రాంతంలో హరిజనుల కార్యక్రమాల్లో బాధ్యతగా పాల్గొంటూ వారి అభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ మరియు తన చిన్నతనం నుంచి బాక్సింగ్ పోటీల్లో ప్రతిభను చూపిస్తూ చిన్నారులకు ఈ విద్యలో శిక్షణ ఇస్తూ క్రీడల్లో మరింత స్ఫూర్తిని కలిగిస్తూ చిన్నారుల భవిష్యత్తు బాటలు వేసిన సుదర్శన్ కు బాధ్యతలు అప్పగించినందుకు హరిజనుల అభివృద్ధికి మరింత కృషి చేయాలని జాతీయ నాయకులు కోరారు. దీనితో పారిశ్రామిక ప్రాంతంలో హరిజనులు అందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సుదర్శన్‌కు అభినందనలు తెలిపారు.

## సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 30 మంది శిక్షణ కార్యక్రమం



అనంతగిరి : సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎఫ్ వి టి ఆర్ స్ అను సంస్థ బెంగళూరు వారి సహకారంతో బొర్ర గేటువలస మరియు కటిక క్లస్టర్లలో గల నిరుద్యోగ యువకుల కు డెక్కా కాపురం గ్రామంలో ఉచిత డ్రైవింగ్ మరియు తాపీ మేస్త్రి విభాగాలలో 30 మందికి శిక్షణ ప్రారంభించడం జరిగింది సంస్థ కార్యదర్శి డి వీరభద్ర రావు తెలిపారుకార్యక్రమంలో ప్రత్యేక క్లస్టర్లో నైపుణ్య అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసి ఆ కమిటీ ఆధ్వర్యంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ జరిగే విధంగా మరియు ఆ కమిటీ బృందాలు నిర్వహణ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు అదే విధముగా త్వరలో మరియు ఒక రెండు బ్యా చీలు అటవీ ఉత్పత్తుల సేకరణ మరియు మార్కెటింగ్ విభాగంలో కూడా నైపుణ్య అభివృద్ధి శిక్షలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రసన్నకుమార్ బుద్దరాజు నాగమణి త దితరులు పాల్గొన్నారు

## చెత్త నుండి సంపద కేంద్రాలతో స్వచ్ఛ గ్రామాలు సాధ్యం

గొలుగొండ : చెత్త నుండి సంపద కేంద్రాలతో స్వచ్ఛ గ్రామాలు సాధ్యపడతాయని ఎంపిడిఓ సువర్ణరాజు అన్నారు. మండలంలో బుధవారం చెత్త నుంచి సంపద కేంద్రంలో ఐదు మండలాలకు చెందిన 81 మందికి కేంద్రాలపై అవగాహన కల్పించేందుకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఈ కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తమద న్నారు.

DOCUMENT LOST
K.జగదీశ్వరరావు
S/o. K.కృష్ణమూర్తినాయుడు.
నా యొక్క Plot ఒరిజినల్ డాక్యుమెంట్స్ (బొబ్బిలి) డాక్యుమెంట్ నెం.2822/2013
P.M.పాలెం నుండి మధురవాడ వెళ్ళే మార్గం మధ్యలో పోయినవి. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు తెలియపరచగలరు.
ఫోన్ నెంబర్ :
9949934949

కావలెను
MATHS FACULTY
VI th X th CIA, SSC
Evining 6 to 8 PM
TPT Colony,
Seethammadhara
Visakhapatnam - 13
9182876798

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE, BHEEMUNIPATNAM.
O.S.24/2017
Between :
Pilla Venkata Ramana ...Plaintiff
And:
Komala Satyavathi and another ...Defendants
NOTICE
To:
1.Konala Satyavathi W/o.Subramanyeswara Reddy, resident of Door No.10-122/1, Sri Sivagayatri Nagar, Papayyarajapuram, Sujatha Nagar, Pendurthi, Visakhapatnam.
2.Undralla Aruna W/o.Murali Krishnam Raju, resident of Door No.10-122/1, Sri Sivagayatri Nagar, Papayyarajapuram, Sujatha Nagar, Pendurthi, Visakhapatnam.
Please take notice that the above suit was filed by the plaintiff against you and the matter was posted to **25-02-2019** for your appearance either personally or through an Advocate duly authorized at **10-30 A.M.**, on **25-02-2019** before the above court, failing which the matter will be decided as per the material available on record.
CH.RAMBABU
Advocate for plaintiff
Vizianagaram

# దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం


దరఖాస్తులు స్వీకరిస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు

విశాఖపట్నం : మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ శాసనసభకు 25, లోక్‌సభకు నలుగురు అభ్యర్థులు దరఖాస్తు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో రానున్న శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుండి గురువారం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. తొలిరోజునే తూర్పు నియోజకవర్గం నుండి 2, పశ్చిమ నుండి 3, ఉత్తరం 3, దక్షిణం 1, పెందుర్తి 2, అనకాపల్లి 1, ఎలమంచిలి 3, పాయకరావుపేట 4, నర్సీపట్నం 1, అరకు 2, పాడేరు 3 శాసనసభ నియోజకవర్గాలకు మొత్తం కలిపి 25 మంది దరఖాస్తు చేసుకున్నారు. విశాఖపట్నం లోక్‌సభకు 2, అనకాపల్లికి 2 దరఖాస్తు అందాయి. దరఖాస్తుల స్వీకరణ పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు స్వీకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, బీసీ సెల్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్, అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల అధికారి వేగి వెంకటేష్, గొంపా గోవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశావాహులు, తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ నినాదాలతో కార్యాలయంమంతా హోరెత్తింది.

# టీడీపీలోకి కొనసాగుతున్న భారీగా వలసలు



నాతవరం : నాతవరం మండలంలోని ఏపిపురం పంచాయితీ లోని పాత ఉప్పరాగూడెం గ్రామానికి చెందిన 90 మందిని అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి నియోజకవర్గంలో ఎంతో మంది పార్టీలో చేరుతున్నారన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. అనంతరం కొత్త ఉప్పరగూడెం గ్రామ రామాలయంలో భగీరథ మహర్షి విగ్రహ ఆవిష్కరణ చేసి గతంలో అయ్యన్న పాత్రుడు గుడికి సంబంధించి డ్రిల్స్ వేయడానికి ఇచ్చిన హామీ ప్రకారం విజయ్ రూ. 40,000 రూపాయిలు అందచేసారు. ఈ కార్య క్రమంలో టీడీపీ మండల స్థాయి నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య శిబిరంనకు విశేష స్పందన



కంచరపాలెం : దివంగత నేత స్వర్గీయ యమ్‌వీవీఎస్ మూర్తి స్ఫూర్తితో అయన మనమడు భరత్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక జీవీఎంసీ 40 వార్డ్ నరేంద్ర నగర్ సామాజికభవనం లో జరిగిన ఈ కార్యక్రమములో వార్డ్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ఎం డి జాకీరుద్దీన్ నేతృత్వములో గీతం హాస్పిటల్ సౌజన్యముతో నిర్వహించిన కార్యక్రములో వచ్చిన రోగులకు, ఆరోగ్య వంతమైన సమాజమే లక్ష్యంగా , గీతం హాస్పిటల్ వారి సహకారంతో అన్ని రకాల ఉచిత వైద్య సేవలు నిర్వహించారు.ముఖ్యముగా సాధారణ వైద్య పరీక్షలు మరియు ఇతర ఆరోగ్య సేవలు ఉచితంగా అందించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భముగా వచ్చిన 500మంది పైగా వచ్చిన వారికీ సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రములో నరేంద్ర నగర్ కాలనీ అధ్యక్షుడు వి నాగేశ్వరరావు, జే.వి భాస్కరరావు, కర్రీ రామ కృష్ణ జి శ్రీనివాస్ కే కనక రాజు, వి శ్యాం గుబ్బల శ్రీను , జన్మ భూమి కమిసభ్యురాలు ఎం డి బాను, మరియు స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



భీమునిపట్నం : భీమిలి బ్యాంకు కాలనీ లో వున్న సన్ స్కూల్ లో అభినందన సభ ఏర్పాటు చేసారు. ఇటీవలే నాసా వారు నిర్వహించిన నేషనల్ ఆప్టిట్యూడ్ ఎనలటికల్ టెస్ట్ లో వివిధ పాఠశాలల నుండి 2500 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో సన్ స్కూల్ లో 7వ తరగతి చదువు తున్న ఎస్.జోష్ మనోహర్ అనే విద్యార్థికీ 13 వ స్థానం సాధించాడని సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి .శ్రీనివాసరావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తనకు అవకాశం వచ్చినప్పుడు తన టాలెంట్ ను నిరూపించుకోవాలని అన్నారు. విద్యార్థికి ఎన్.ఐ.ఎస్.ఎ చైర్మన్ కుల్ భూషణ్ శర్మ బహుమతి అందిం చారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి మనోహర్ ని డైరెక్టర్ కె.శ్రీనివాస రావు . ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఎం అరుణ్ కుమార్, ఉపాధ్యా యులు,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



37వవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు అధ్వర్యంలో ఆదరణ -2 పథకం లో భాగం గా వెనుక బడిన వర్గాలవారికి కుట్టు మిషనలు గంకల అప్పారావు చేతులమీదు గా పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలవారికి రాజ్యా ధికారాన్ని ఇచ్చినది స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ అలాగే బడుగు బలహీన వర్గాల వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని ఉద్దేశంతో పనిముట్లు పంపిణీచేస్తున్న మన నాయకుడు నారాచంద్రబాబు నాయుడు అని తెలియజేశారు. కాబ్బటి ప్రజలు వచ్చే ఎన్నికలలో అందరు నిండుమనసుతో ఆయనను ఆశీర్వదించి మరళా ముఖ్య మంత్రిగా చేయాలని కోరారు.

# త్వరలో గునుపూడి పిహెచ్‌సిలో ప్రసూతి సేవలు

నాతవరంః త్వరలో గునుపూడి పిహెచ్‌సిలో ప్రసూతి సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వైద్యాధికారి పద్మప్రియ తెలిపారు. పిహెచ్‌సి ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు పిహెచ్‌సిలో ప్రసవాలు జరగలేదన్నారు. ఇటీవల ప్రసూతి సేవలకు సంబంధించిన పరికరాలు వచ్చాయన్నారు. సాధారణ ప్రసవం కాకుంటే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తామన్నారు.

## రేపే కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనగా 10 వ తేదిన 3వ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కమ్ మేనేజింగ్ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి విలేఖరులకు తెలిపారు. ఈ రక్త దాన శిభిరాన్ని భీమిలి సి.ఐ వెంకటనారాయణ ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్థానిక చిన్న బజార్ లో ఉన్న డచ్ రోడ్డు లోరేపు అనగా ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకూ రక్తదాన శిభిరం నిర్వహించబడుననీ తెలిపారు. వివరాలకు కోసం 98495 81826 నంబర్ ను సంప్రదించాలనీ ఆయన కోరారు.

## ఖోఖో పోటీలను విజయవంతం చేయండి



అనకాపల్లి : పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో 8, 9, 10 తేదీలలో జరిగే ఖో ఖో పోటీలను జయప్రదం చేయాలని, జిల్లా ఖో ఖో అసోషియేషన్ అధ్యక్షులు దాడి జయవీర్ విజ్ఞప్తి చేసారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖో ఖో క్రీడా పితామహుడు కీ॥శే॥ దొడ్డి అప్పారావు, నివాళులలతో కీ॥శే॥ దాడి సత్యరమేష్ మెమోరియల్ 52వ ఆంధ్రప్రదేశ్ అంతర్‌జిల్లాల సీనియర్ ఖోఖో పోటీలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని చెప్పారు. విద్యుత్ దీప కాంతులతో స్త్రీ, పురుషులు పాల్గొనే పోటీలలో 13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. 8వ తేదీన వన్‌వే ట్రాఫిక్ జంక్షన్ నుండి, క్రీడాకారులతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి పోటీలను ప్రారంభించడం జరుగు తుందన్నారు. డిఐజి జి. పాలరాజు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు, ఎస్పీ అట్టాడ బాపూజీ, బి. లింగేశ్వరరెడ్డి, డిఎస్పీ ప్రసాద్, లీడర్ అధినేత వివి రమణమూర్తి, ఆంధ్ర ఖోఖో అద్యక్షులు ప్రసాద్, కార్యదర్శి సీతారామిరెడ్డి, ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. బహుమతులు ప్రధానోత్సవానికి దాడి రత్నాకర్ ఏసిపి కింజరపు ప్రభాకర్, జోనల్ కమీషనర్ రాము, సిఐ తాతారావు, ట్రాఫిక్ సిఐ కిరణ్ కుమార్, ప్రశాంతి నికేతన్ కరస్పాండెంట్ డివి శ్రీనివాసరావు, దాడి అప్పారావు, తదితరులు పాల్గొంటారని, పేర్కొన్నారు. ఈసంధర్బంగా స్టేడియంలో నాలుగు కోర్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడాకారులు, క్రీడా అభిమానులు, పాల్గొని, ఖో ఖో పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

## ఏపిఐఐసి పైపు లైన్ నిర్వాసిత మత్స్యకారులకు ప్యాకేజి ఇవ్వాలని రిలే నిరాహారదీక్షలు



అచ్యుతాపురం : ఏపిఐఐసి పైపు లైన్ పూడిమడక నిర్వాసిత మత్స్యకారులకు వెంటనె ప్యాకేజి పంపిణి చేయాలని జనసేనపార్టీ జిల్లా కమిటి సభ్యులు శెట్టి చిరంజీవి డిమాండ్ చేశారు .గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట పూడిమడక నిర్వాసిత మత్స్యకారులు లక్షా 25 వేలు ప్యాకేజి వెంటనే పంపిణి చేయాలని జనసేన ,సిపిఎం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు .ఈ దీక్షలో పాల్గొన్న శెట్టి చిరంజీవి మాట్లాడుతూ ఏపిఐఐసి పైపు లైన్ వలన మత్స్య సంపద నశించిపోయి పూడిమడక మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు .అయితే ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం అమలు చేసిన ప్యాకేజి చాలా మంది నిర్వాసిత మత్స్యకారులకు ఇప్పటికి పంపిణి చేయకపోవడం అన్యాయమన్నారు .సిపిఎం నాయకులు కర్రి అప్పారావు మాట్లాడుతూ వెంటనె ప్యాకెజీ పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు మేరుగు ప్రవీణ్ మాట్లాడుతూ గత 9 నెలల నుండి ఏపిఐఐసి ప్యాకేజి కోసం ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు చుట్టు తిరుగుతున్నా పట్టించుకోకపోవడంతో విసిగిపోయి రిలే నిరాహారదీక్షలు చేపెట్టామన్నారు .ప్యాకేజి పంపిణి చేసే వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు .ఈ దీక్షలో సిపిఎం నాయకులు బుద్ధా రంగరావు ,కూండ్రపు సోము నాయిడు, చేపల తాతయ్య, జనసేన నాయకులు మాడెం సూరి అప్పారావు ,మేరుగు రవిప్రసాద్ ,మేరుగు శ్రీనివాసరావు ,టి బిబిన్, మైలపల్లి కాశీరాం, అధిక సంఖ్యలో నిర్వాసిత మత్స్యకారులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రచారానికి సిద్ధమైన రథం



యలమంచిలి : వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారానికి నూతన ప్రచార రథాన్ని గురువారం శ్రీ సుబ్రహ్మస్వామి దేవస్థానం వద్ద ప్రారంభించారు. యలమంచిలి నియోజకవర్గం వైసీపీ నాయకులు యు.వి. రమణమూర్తిరాజు, డీసీసీబీ అధ్యక్షుడు తేజవర్మ, ఈ రథానికి యలమంచిలి పట్నంలో దిమిలి రోడ్డులో గల శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం వద్ద పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు బద్దపు దొర, బెజవాడ నాగేశ్వరరావు, కొఠారు కొండబాబు, ఆడారి రాధాకృష్ణ, దూళి నర్సింహమూర్తి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాపులకు రిజర్వేషన్ కల్పించడం అభినందనీయం



విశాఖపట్నం : ఎన్నో ఏళ్లుగా రాష్ట్రంలోని కాపులు కోరుతున్న రిజర్వేషన్ ఫలాలు త్వరలో అందుబాటులోకి తీసుకువస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కాపులందరి మద్దతు ఉంటుందని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రెడ్డి నరసింగరావు అన్నారు. గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాపులకు ఉన్నటువంటి అధికశాతం పేదలకు, నిరుద్యోగులకు విద్య, ఉపాధి రంగాల్లో సిఎం చంద్రబాబు ప్రకటించిన ఐదుశాతం రిజర్వేషన్ ఎంతగానో ఉపయోగపడుతుదని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర కాపు సమాఖ్య మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు కేదారి లక్ష్మి మాట్లాడుతూ తమ కాపులు అందరూ అది దయనీయ స్థితిలో పేదరికాన్ని అనుభవిస్తున్నారని, కాపు సమస్యలన్నింటినీ చంద్రబాబు గొప్పతనం ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం సీనియర్ నాయకుడు సత్యనారాయణ మాట్లాడుతూ కాపులు ఉన్నతికి శ్రమిస్తున్న చంద్రబాబుకి కాపు కులస్తులు అంతా మరాలా సీఎం గా గెలుపించుకోవాలని కోరారు.

## విజయవాడలో 58వరోజు సీతారాం దీక్షలు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షల్లో భాగంగా 58 వ రోజు దీక్షలను ఆయన గురువారం విజయవాడ ధర్నా చౌక్ వద్ద కొనసాగించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఆయా భూముల్లో నిజమైన సాగుదారులను మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించి, ఎకరాకు పది లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తుంటే దాన్ని కాదని ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ నకిలీ లబ్ధిదారులతో జాబితా తయారు చేసి రెండు కోట్ల రూపాయలు కాజేయడానికి ప్రయత్నం చేస్తే దాన్ని జనసేన పార్టీ అడ్డగించిందన్నారు. ఆ తర్వాత అధికారులకు న్యాయం కోసం ఎన్ని వినతులు అందజేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఆందోళనలు చేస్తే వాటిపైనా సానుకూల స్పందన రాకపోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినా రైతులకు న్యాయం జరిగలేదన్నారు. అందుకే రైతులతో కలిసి దేశ రాజధాని ఢిల్లీలో రైతులతో కలసి ఏపీ భవన్ వద్ద ధర్నా చేసి దేశ ప్రధాని, రాష్ట్రపతి ద ృష్టికి టి. వెంకుపాలెం సమస్య తీసుకెళ్లామన్నారు. అలాగే ఎమ్మెల్యే పీలా అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేశామని, రెండు అంశాలపై దర్యాప్తు కూడా జరుగుతోందని తెలిపారు. ఇకపోతే సమస్య పరిష్కారం విషయంలో ప్రతిపక్షానికి కూడా సమాన బాధ్యత ఉన్నందున అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున విషయాన్ని మరోసారి పాలక, ప్రతిపక్షాల ద ృష్టికి తీసుకెళ్లడం కోసం రాజధానిలో రెండు రోజుల పాటు దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ఏది ఏమైనా రైతులకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదని సీతారాం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, పాము పైడిరాజు, గల్లా వినోద్, సురభి హరీష్, రైతులు, ఉరుకూటి అప్పారావు, భరణికాన ముత్యాలు, ఉరుకూటి సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## పసుపు కుంకుమ డబ్బులు
# తిరిగి కట్టానవసరం లేదు



పసుపు కుంకుమ అందజేస్తున్న విజయ్

నర్సీపట్నం : మున్సిపాలిటీ లోని 26 వ వార్డులో తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తున్న పసుపు-కుంకుమ చెక్కులను లబ్ధి దారులకు అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ అందచేసారు. ఈ సంధర్భంగా విజయ్ మాట్లాడుతూ మహిళలందరు టిడిపికి అండగా నిలబడటాన్ని చూసి ఓర్వలేక పసుపు-కుంకుమ కింద ఇస్తున్న 10,000ల గురించి తప్పుగా ప్రచారం చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అదే విధంగా చంద్రబాబు గారు డ్వాక్రా మహిళలను సొంత అక్క, చెల్లెలా భావిస్తూ పసుపు కుంకుమ కింద రూ.10,000 ఉచితంగా ఇస్తున్నారని ఆ డబ్బులు తిరిగి కట్టాల్సిన అవసరం లేదని ఈ సంధర్భంగా విజయ్ వివరించారు.

# టీడీపీతోనే అన్ని వర్గాలకు మేలు



గొలుగొండ : తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి అన్నారు. గురువారం మండలంలోని కొమిర, పుత్తడిగైరంపేట, రావణాపల్లి, ఏటిగైరంపేట, పాకలపాడు, గుండుపాల, కొత్తఎల్లవరం గ్రామాల్లో డ్వాక్రా సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లుగా అయ్యన్నను ఆదరించిన అక్కచెల్లలకు పసుపు కుంకుమతో పాటు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించారన్నారు. ప్రతీ ఒక్కరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, జెడ్‌పిటిసి చిటికెల తారకవేణు గోపాల్, నాయకులు కర్రి నాయుడు, కొల్లి సత్తి బాబు, తుమ్మగుంట అప్పలనాయుడు, రూపల నాయుడు, కొల్లి రాంబాబు, కొల్లి రామకృష్ణ, కామిరెడ్డి రామన్న, నల్లబెల్లి రాజుబాబు, నల్లబెల్లి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదిన విద్యార్థులకు మోడల్ టెస్ట్

యలమంచిలి : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 9వ తేదిన స్టేషన్ రోడ్ స్కూల్ యలమంచిలిలో 10వ తరగతి మోడల్ టేస్ట్ ఉదయం 10 గంటల నుంచి 11:30 వరకు నిర్వహిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వై. అప్పలరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెతికి తీయానికి పబ్లిక్ పరీక్షలలో ఉన్న బయాందోళనను పోగొట్టడానికి వాళ్ళ ప్రతిభను నీరూపించుకోవడానికి కండెక్ట్ చేసే ఈ పరీక్షను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, హాల్ టికెట్స్ ఆయా స్కూల్స్‌లో విద్యార్థులు తీసుకోమని సమాచారం లేని వాళ్ళు పరీక్ష కేంద్రం వద్ద తీసుకోవచ్చు అని తెలియజేశారు.

## 15, 16 తేదీల్లో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు

గొలుగొండ మండలంలోని జోగుంపేట గ్రామంలో ఈ నెల 15, 16 తేదీల్లో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. తాజా మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 15వ తేదీ సాయంత్రం గ్రామంలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలను ప్రారంభిస్తామని వారు తెలిపారు

# దేశం కోసం ఆడాలి

### తెలంగాణ రాష్ట్ర ఏడీజీపీ (ఎల్ అండ్ ఓ) జితేందర్

**- ముగిసిన సైబరాబాద్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2019**

**- ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఏడీజీపీ జితేందర్, ఐపీఎస్., పీవీ సింధు**



సైబరాబాద్: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఈరోజు సైబరాబాద్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2019 ముగింపు వేడుకలు / క్లోజింగ్ సెర్మనీ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) జితేందర్, బ్యాడ్ మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు హాజరయ్యారు. ముందుగా మహిళలు, పురుషులకు వేర్వేరుగా నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెం ను గాలిలోకి తుపాకీ కాల్చి పోటీలను ప్రారంభించారు. అనంతరం మాదాపూర్ జోన్ పోలీసులకు సీ ఏ ఆర్ హెడ్ క్వార్టర్ పోలీసులకు నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ పోటీల్లో మాదాపూర్ టీం గెలిచింది. తెలంగాణ రాష్ట్ర ఏడీజీపీ జితేందర్ మరియు సైబరాబాద్ సీపీ పోటీపడిన టగ్ ఆఫ్ వార్ పోటీలో ఏడీజీపీ టీం విజయం సాధించింది.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాంతి భద్రతలు అదనపు డీజీపీ జితేందర్, ఐపీఎస్., గారు మాట్లాడుతూ ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. సైబరాబాద్ లో మూడు ఏళ్ల తర్వాత మళ్ళీ స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాట చేయడం పట్ల సైబరాబాద్ సీపీ వీసీ సజ్జనార్, ఐపీఎస్ ని అభినందించారు. ఇలాంటి స్పోర్ట్స్ మీట్ ను ప్రతీ సంవత్సరం జరపాలన్నారు. క్రీడలు నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. ఓ జర్మన్ తత్వవేత్త చెప్పిన మాటను ఉదహరించారు (In sports winning Medal is not important, winning friends is important/ క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప) అన్నారు. బ్యాడ్ మింటన్ క్రీడాకారిణి పీవీ సింధును ఆదర్శంగా తీసుకొని దేశం జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించాలని స్టూడెంట్ పోలీస్ క్యాడెట్స్, విద్యార్థులకు సూచించారు.

అనంతరం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఐపీఎస్., మాట్లాడుతూ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ నమస్కారం తెలిపారు. దాదాపు మూడు ఏళ్ల తర్వాత ఈ స్పోర్ట్స్ మీట్ జరుగుతుండడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ (ఫైనాన్స్) కె. రామకృష్ణారావు, ఐఎఎస్., ఈ నెల 5వ తేదీన మొదటి రోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ క్రీడల్లో పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో మూడు రోజుల పాటు జరిగిన ఈ క్రీడల్లో 5 జోన్ల కు చెందిన లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్, కానిస్టేబుల్ నుంచి ఏడీసీపీ ఆఫీసర్ వరకు, మినిస్టీరియల్ స్టాఫ్, స్టూడెంట్ పోలీస్ కేడెట్లు (ఎస్పీసీ)లు పాల్గొన్నారన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్, క్యారమ్స్, చెస్, బ్యాడ్మింటన్, టెన్నిస్ తదితర పోటీలు నిర్వహించామన్నారు. ఆటల్లో గెలుపోటములనేవీ సహజమన్నారు. గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. క్రీడలు మనలో దాగున్న శక్తి సామర్థ్యాలను, పోరాట పటిమను వెలికి తీస్తాయన్నారు. పోలీసులు ఏదే స్ఫూర్తిని ప్రొఫెషన్ లోనూ చూపించాలి అన్నారు. మంచి జీవన్ విధానాన్ని/ life style ని అవలంబించాలన్నారు. స్టూడెంట్ పోలీస్ క్యాడెట్స్ (ఎస్పీసీ)లు పరేడ్ ను చక్కగా చేశారని అభినందించారు. మార్చ్ ను ముందుకు నడిపించిన జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీల్లో పాల్గొన్న ఎస్పీసీ లక్ష్మిని అభినందించారు.

అనంతరం బ్యాడ్ మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మాట్లాడుతూ ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడం సంతోశంగా ఉందన్నారు. క్రీడల్లో గెలుపు కంటే పాల్గొనడం/ పార్టీసిపేషన్ ముఖ్యమన్నారు.

కష్టపడితేనే క్రీడల్లోనైనా, ఏ వృత్తిలోనైనా ఫలితం ఉంటుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు సెల్యూట్ అన్నారు. జాతీయస్థాయిలో మెడల్స్ సాధించాలని ఎస్పీసీ లను కోరారు.

అనంతరం మాదాపూర్ డీసీపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోలీసులు విధుల్లో ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు తోడ్పడతాయన్నారు. పోలీసులు శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. పోలీసుల మానసికోల్లాసం కోసం యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటు చేసిన సైబరాబాద్ సిపి ని ఆయన అభినందించారు.

అనంతరం చీఫ్ గెస్ట్ లు గౌరవ వందనాన్ని స్వీకరించారు. క్రీడల్లో గెలిచిన వారికి తెలంగాణ రాష్ట్ర ఏడీజీపీ జితేందర్, పీవీ సింధు, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనార్, ఐపీఎస్., బహుమతుల అందజేశారు. బ్యాడ్ మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు కు మెమొంటో ను అందజేశారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వి6 తీన్మార్ ఫేమ్ రవి అందరినీ నవ్వించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) జితేందర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఐపీఎస్., బ్యాడ్ మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, మాదాపూర్ డీసీపీ వెంకటేశ్వరరావు, ఐపీఎస్., డిసిపి ట్రాఫిక్ ఎస్ ఎస్ఎమ్ విజయ్ కుమార్, ఐపీఎస్., శంషాబాద్ డిసిపి ప్రకాష్ రెడ్డి, ఐపీఎస్., బాలనగర్ డిసిపి పద్మజా, విమన్ అండ్ చిల్డ్రన్ ప్రొటెక్షన్ సెల్ డిసిపి అనసూయ, డీసీపీ క్రైమ్స్ జానకీ షర్మిలా, ఏడీసీపీ అడ్మిన్ నరసిమహ, ఏడీసీపీ ట్రాఫిక్ ప్రవీణ్ కుమార్, ఏడీసీపీ ఎస్బీ గౌస్ మొహియుద్దీన్, ఏడీసీపీ క్రైమ్స్ ఇందిర, ఏడీసీపీ నాథానియల్, ఏడీసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ మాణిక్ రాజ్, ఏసీపీలు, కె. రవి కుమార్ (వి6 తీన్ మార్ ఫేమ్ బిత్తిరి సత్తి ), సెక్షన్ల సూపరింటెండెంట్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి

**నా శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా**

**వైఎస్సార్ సీపీలో చేరిన కోట్ల హర్షవర్ధన్ రెడ్డి**

కడప : కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. కోడుమూరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత కోట్ల హర్షవర్ధన్ రెడ్డి గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సుమారు 2వేల మందితో ఆయన పార్టీలో చేరారు. వైఎస్ జగన్ ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీపీలతో పాటు, ఏడుగురు ఎంపీటీసీలు, పలువురు సర్పంచ్‌లు కూడా వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జగనన్నను ముఖ్యమంత్రి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు.




## మోదీ ముఖంలో భయం కనపడుతోంది.. రాహుల్ గాంధీ విమర్శలు

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. తమ పార్టీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భాజపా, ఆర్ఎస్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీ ఓడిస్తుంది. దేశంలో భాజపా ద్వేషాన్ని వ్యాప్తి చేస్తోంది. ప్రధాని మోదీ ముఖంలో భయం కనపడుతోంది. దేశంలోని ప్రజలను విభజిస్తూ పరిపాలన కొనసాగించలేమని ఆయన ఇప్పుడు తెలుసుకుంటున్నారు. దేశంలోని వ్యవస్థలు ఏదో ఒక పార్టీకి చెందినవి కాదు.. అవి దేశానికి చెందినవి. వాటిని రక్షించడం మన బాధ్యత.. కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీల బాధ్యత ఇది. దేశం కన్నా తామే గొప్ప అని భాజపా భావిస్తోంది. తమ కంటే దేశమే గొప్ప అని మరో మూడు నెలల్లో వారికి తెలుస్తుంది అని వ్యాఖ్యానించారు.

దేశ భద్రత విషయంలో నాతో చర్చించేందుకు ప్రధాని మోదీని కనీసం 10 నిమిషాలు ఓ వేదికపై ఉంచండి. ఆయన అక్కడ ఉండలేక పారిపోతారు. డోక్లాంలోకి చైనా తమ ఆర్మీని పంపింది. కానీ, మోదీ చైనా ముందు చేతులు కట్టుకుని నించున్నారు. ఈ ఐదేళ్లు ఆయనపై పోరాటం జరిపాక నాకు ఓ విషయం తెలిసింది.



**ఎన్నో సంవత్సరాల సింహాచలం దేవస్థాన భూ సమస్యలో న్యాయం కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న ప్రజలకు న్యాయం చేసేలా ఈరోజు మన తెలుగుదేశం ప్రభుత్వం శాసన సభలో దేవస్థాన భూముల క్రమబద్ధీకరణ కు ప్రత్యేక బిల్లు ఆమోదం తెలిపింది. ఇన్నేళ్ల సమస్యకు పరిష్కారాన్ని కి ఎంతగానో కృషి చేసిన మన సిఎం శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి మరియు ప్రభుత్వ విప్ శ్రీ గణబాబు గారికి లక్ష్మి నగర్ ఎఫ్ బ్లాక్ ప్రజలు అందరి తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు. తెలుపుతు జరిపిన రేలీ ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు బాలసుబ్రహ్మణ్యం, సత్తిరాజు, తులసిరామ్ , అధికసంఖ్యలో ప్రజలు మొదలగున్నవారు పాల్గొన్నారు.**

# నేడు నూలి పురుగుల నిర్మూలన దినం



పరవాడ: నేడు నూలిపురుగుల నిర్మూలనదినం సందర్భంగా గురువారము ఎమ్ ఇ ఒ అఫీసులో ప్రదానోపాద్యాలుకు శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరవాడ వైద్యాదికారణి ప్రమీల మాట్లడుతూ నూలి పురుగుల నిర్మూలన దినం సందర్భంగా 1-18 సంవత్సరాల పిల్లలు అందరికీ నూలిపురుగుల నిర్మాలన మాత్రలు నేడు ఉచితంగా అంగన్‌వాడి కేంద్రాల్లో మరియు పాఠశాలల్లో అందజేస్తామని అన్నారు.

నమోదు చేయబడని మరియు పాఠశాలకు వెళ్ళని పిల్లలుకు కూడా ఈ మందులును అందజేస్తామ ని అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల విద్యాశాఖాదికారిణి ఎమ్ .సునీత మరియు ప్రదా నోపాద్యాయులు తథితర్లు పోల్గోన్నారు.

# పన్నులు చెల్లించండి

పెద్దాపురం: ప్రభుత్వ ఉత్తర్వుల నెం 53. తే. 6-2-19ది నందు పురపాలక సంఘ పరిధిలో ఆస్తిపన్ను మరియు ఖాళీ స్థలం వడ్డీ రాయితీ మంజూరు చేయుచూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం పెద్దాపురం పురపాలక సంఘ చైరఎపర్సన్ రాజా సూరిబాబు రాజు పురప్రజలకు విజ్ఞప్తిచేయునది ఏమనగా మీ యొక్క ఆస్తి పన్ను మరియు ఖాళీ స్థలాల పన్ను ఒకే పర్యాయం అనగా 31-03-19 తేదీ లోపు చెల్లించిన ఎడల మీకు ఎటువంటి వడ్డీ లేకుండ చెల్లించవచ్చునని వడ్డీతో చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు వడ్డీని తదుపరి చెల్లించవలసిన పన్ను నుండి సర్దుబాటు పొందగలరని చైర్మన్ రాజా సూరిబాబురాజు తెలిపారు.

## పురపాలక సంఘం ప్రత్యేక సమావేశం

పెద్దాపురం: 11వ తేదీన సోమవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం మునిసిపల్ కౌన్సిల్ హాలునందు ఏర్పాటు చేయడమైనది కావున కౌన్సిల్ సభ్యులు అందరూ హాజరుకావలసినదిగా పెద్దాపురం మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ నేరెళ్లమ్మవారికి వెండి రైక బహూకరణ



అన్నవరం: తూ.గో జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం కొండ దిగువున గ్రామ దేవతగా పూజలందుకుంటున్న శ్రీశ్రీశ్రీ నేరెళ్లమ్మవారికి స్థానిక దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగి అనిశెట్టి. సత్యనారాయణ అండ్ సన్స్ అమ్మవారికి 21/4 కేజీల వెండితో రైకను తయారు చేయించి అమ్మవారికి బహుకరించారు.

# అగ్ని బాధితులను పరామర్శించిన నడింపల్లి సుబ్బరాజు



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం చెయ్యేరు పరిధిలోని సావరం వద్ద అగ్ని ప్రమాదంలో నష్టపోయిన ఆదామ్ బేగ్ వారి కుటుంబ సభ్యులను కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు పరామర్శించారు. అనంతరం అన్ని విధాలా తాము ఆదుకుంటామని హామీ ఇచ్చారు. 25 కేజీల బియ్యం బస్తాను ఆయన బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెయ్యేరు సొసైటీ అధ్యక్షులు సుధా నాగభూషణం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, చెల్లి సురేష్, బాబ్జీ, కర్నీడి శ్రీను, బొక్కా పండు తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ రోడ్డులో లారీ బీభత్సం



విశాఖపట్నం: విశాఖ బీచ్ రోడ్డులో గురువారం తెల్లవారుజామున ఇసుక లారీ బీభత్సం సృష్టించింది. నోవాటెల్ జంక్షన్ వద్ద పందిమెట్ట రోడ్డు మీదుగా వచ్చిన ఇసుక లారీ బీచ్ రోడ్డులో సందర్శకులు కూర్చునే గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తెల్లవారుజామున జరగడంతో జనాలు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.



9న అబ్దుల్ కలాం కల్చరల్ సెంటర్ శంకుస్థాపన బ్రోచర్‌ను మాజీ ఎమ్మెల్యే రెహ్మాన్ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చినరెహ్మాన్, బాబూబాయ్, రెహ్మతుల్లాఖేట్, అబ్దుల్‌సయద్, ఎంఎ హుస్సేన్, ఎంఎ రజాక్ పాల్గొన్నారు.

# నేటివరకూ జీతాలు లేవు:ఉపాధ్యాయుల ఆవేదన

అన్నవరం: తూ.గో.జిల్లా స్ధానిక జిల్లా పరిషత్ పాఠశాల అన్నవరం శంఖవరం మడలం వార్కి నేటి వరకు జీతాలు రాక తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కనీసం జీతాలు మరో వారం రోజులకైనా వస్తాయన్న నమ్మకము లేదని స్దానిక ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు. అలాగే కనీసం జీతాల బిల్లులు ట్రజరీకి పంపించుదాము అనుకొంటే నెట్‌లో సైట్ ఓపెన్ కావడం లేదు. ఈ విషయాన్ని అనేక సార్లు రాష్ట్ర రాజధాని అమరావతిలో ఉన్న ఉన్నతాధికారులకు ఎన్ని సార్లు ఫోన్ చేసినా మా భాధను పట్టించుకొనే నాధుడు కొరవైనాడు. అయితే మండల ఉపాధ్యా యులు, ఓరియంటల్ పాఠశాల సిబ్బంది ఆల స్యంగానైనా గురువారం జీతాలు అందుకొన్నారు. అయితే అకౌంటులో ఉన్న కొంత సొమ్ము అయినా తీసుకొందామంటే అది జీరో బ్యాలెన్స్ లో ఉన్నాయని వాపోతున్నారు. కాబట్టి మా సమస్యలను ఉన్నత అధికారులు పట్టించుకొని వెంటనే జీతాలు విడుదల చేయాలని ఉపాధ్యా యులు కోరుచున్నారు.

# సింహచలం మెయిన్ రోడ్డులో జనసేనపార్టీ టీ పంపిణీ



సింహచలం : 72 వ వార్డు సింహచలంలో జనసేన సైనికుల ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు సెంటర్‌లో జనసేన పార్టీ గుర్తు అయినటువంటి గాజు గ్లాసును ప్రచారం చేస్తూ ఉచిత టీ పంపిణీ కార్యక్రమం జనసైనికులు చేపట్టారు. పాదచారులు వాహనదారులకు గాజుగ్లాసులో టీ పంచిపెడుతూ జనసేనపార్టీ సిద్ధాంతాలను పార్టీగుర్తును ప్రచారంచేశారు . ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ ఎక్జిక్యూటివ్ కమిటీ మెంబర్ విజయ రామరాజు, కిలారి శ్రీను, గాధవర్జ్యుల హర్ష, రామంజన శ్రీనివాస్, ప్రసాద్ చైతన్య, కనకరాజు, కృష్ణ, రాజు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు



గురువారం ఎన్‌రిచ్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎం తిలక్ పట్నాయక్ తన కూతురు హేమా సాయి తేజస్వీ పుట్టినరోజు సందర్భంగా 14 వార్డు గణేషనగర్‌లో గల అంగన్‌వాడీ పాఠశాలలో విద్యార్థులకు టిఫిన్ బాక్సులు, పెన్సిల్స్, పెన్నలు బిస్కెట్లు, చాక్లేట్స్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన భార్య సుజాత దేవి, టాక్సు కన్సల్టెంట్ కుప్పిలి సురేష్ కుమార్ మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఉపాధ్యాయ సంఘ నాయకులను అరెస్టు చేయడం అన్యాయం**

అచ్యుతాపురం : ఉపాధ్యాయుల సమస్యలపై చలో అసెంబ్లీకి బయలుదేరిన ఉపాధ్యాయ సంఘ (డిటిఎఫ్ )నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని గురువారం అచ్యుతాపురం నాలుగురోడ్ల కూడలిలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఈ నిరసనలో వి శ్రీలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు .



గురువారం దక్షిణ నియోజకవర్గం 25వ వార్డులో పెర్రీ రోడ్డు కోటవీధి పరిసర ప్రాంతాల్లో పొల్యూషన్ కోసం వార్డు పర్యటన చేసిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురువులు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న 25 వ వార్డు ప్రెసిడెంట్ 22 నోలు పోతు స్వామి 23 వ వార్డు ఎక్స్. ప్రెసిడెంట్ విజయ్, ఎక్స్.కార్పొరేటర్ ఆనందరావు అధికార ప్రతినిధి నాగభూషణరావు కే ఆనంద మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖపట్నం విమ్స్‌లో ఉచిత క్షయ వ్యాధి అధునాతన నిర్ధారణ

## నివారణ సేవలు మరియు ఉచిత మందుల సరఫరా కేంద్రము ప్రారంభం



విశాఖపట్నం: విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ, విశాఖపట్నం నందు గురువారం జాతీయ క్షయ నివారణ కేంద్రమును ( RNTCP) విమ్స్ డైరెక్టర్ డా. కడలి సత్య వర ప్రసాద్, జిల్లా క్షయ నివారణ అధికారిణి డా. ఎన్. వసుంధర ఆధ్వర్యంలో ( JEET), TB Alerts ప్రాజెక్ట్ వారి సహకారంతో HUB ప్రారంభించటం జరిగినది. విమ్స్ క్షయవ్యాధి నిర్ధారణ జ్వర, ఛాతిలో నొప్పి లక్షణములు ఉన్నవారికి 2 నమూనాలు కళ్ళే (కఫము) సేకరించి పరీక్షించి వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స ఉచితం చేయుట కొరకు ఈ కేంద్రమును ప్రారంభించారు. విమ్స్ ఆసుపత్రిలో సేకరించిన కళ్ళే (కఫము) ను అత్యధునిక యంత్రం (CBNAAT) ద్వారా ఉచితముగా పరీక్షించి 2 గంటల వ్యవధిలో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన తరువాత విమ్స్ ఆసుపత్రిలో గల HUB నుండి ఛాతి వైద్య నిపుణులు డా. అనురాధ, డా. శ్రావణి లక్ష్మిగారి పర్యవేక్షణలో HUB ఏజెంట్ ( JEET) ద్వారా ప్రత్యక్ష చికిత్స విధానం (డాట్స్) పద్దతిలో చికిత్స ఉచితముగా చేయబడును. చికిత్సతో పటు రోగి పౌష్టిక ఆహారం నిమిత్తం ప్రతి నెల 500/- ( ఐదు వందల రూపాయిలు ) చొప్పున ప్రభుత్వం వారు రోగి బ్యాంకు ఖాతాలో జమ చేయుదురు. విమ్స్ ఆసుపత్రిలో ప్రతినెల అవసరమైన పరిక్షలు, చికిత్స కొరకు ఛాతి వైద్య నిపుణులు అందుబాటులో ఉండెదురు. విమ్స్ నందు ప్రజలు క్షయ వ్యాధి కొరకు అందుబాటులో ఉన్న ఈ సౌకర్యములు అన్ని వినియోగించుకొని, ప్రారంభ దశలో క్షయ వ్యాధి నిర్ధారణతో పాటు అవసరమైన చికిత్స పొంది సంపూర్ణ ఆరోగ్యవంతులై క్షయ వ్యాధి నుండి ముక్తి పొందగలరని, ఈ సేవలను విశాఖ ప్రజలు వినియోగించుకోవాలని విమ్స్ సంస్థ డైరెక్టర్ కడలి సత్యవర ప్రసాద్ కోరారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. భవాని రావు, ఆర్. ఎం. ఓ. డా. చక్రవర్తి, డా. ప్రతిమ దేవి, మరియు ఇతర వైద్యలు, నర్సింగ్ సూపరింటెండెంట్ హేమలత, RNCTP ఉద్యోగులు, ఎమ్. రమేష్ వి. నాగేశ్వరరావు, వినయ్ కుమార్, కే. వి. రామారావు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విదేశాలతో పోలిస్తే భారతదేశం వెనుకబడివుంది

## అంతర్జాతీయ వ్యాపార రంగంలో వృద్ధి సాధించాలి - విశాఖ పోర్టు చైర్మన్ కృష్ణబాబు



విశాఖపట్నం: చైనా, సింగపూర్ వంటి దేశాలతో పోలిస్తే భారతదేశం అంతర్జాతీయ వ్యాపార రంగం, ఎగుమతుల విషయంలో బాగా వెనుకబడి వుందని విశాఖపోర్టు చైర్మన్ టి. కృష్ణబాబు తెలిపారు. గురువారం స్థానిక హోటల్లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణా అండ్ ఆంధ్రప్రదేశ్ మరియు ది విశాఖపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సంయుక్త ఆధ్వర్యంలో ఎగుమతులు, అంతర్జాతీయ వ్యాపారం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 1980కి పూర్వం చైనాలో పోర్టులకు దూరంగా పరిశ్రమలు ఉండేవని తరువాత కాలంలో పోర్టులు వున్న ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పడం వలన అంతర్జాతీయంగా వ్యాపార రంగంలో ఉన్నతస్థాయిలో దూసుకుపోతున్నారన్నారు. చైనా షాంగై పోర్టు ద్వారా 700 టన్నులు ఎగుమతులు జరుగుతుండగా మన దేశంలో 12 పోర్టుల ద్వారా 700 టన్నులు ఎగుమతులు జరుగుతున్నాయంటే ఎంత వెనుకబడి ఉన్నామో అర్థం చేసుకోవచ్చున్నారు. సింగపూర్ ప్రపంచస్థాయి గుర్తింపు పొందిందన్నారు. అంతర్జాతీయగా కేవలం రెండు శాతం మాత్రమే మన దేశం వృద్ధి బాటలో ఉందని 2020 నాటికి 3.5 శాతం వృద్ధి చెందేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందని ఆ దిశగా మనమంతా పయనించాలని సూచించారు. వ్యాపార, పరిశ్రమ స్థాపనకు సింగిల్ విండో విధానం ద్వారా కేవలం 21 రోజుల్లో అన్ని వసతులు వస్తున విషయాన్ని గుర్తుచేశారు. కోస్టల్ తీరప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ ట్రేడ్ కమిటీ కో చైర్మన్ సివి అనురుద్‌రావు, రోనాల్డ్ విలియమ్స్, జీఎస్టీ అండ్ టాక్స్ కమీషనర్ బి. హరేరాం, గుమ్మడి వీరమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 30వ రహాదారి భద్రతా వారోత్సవాలు

# సురక్షితమైన రహదారి - మీ జీవితానికి రక్ష



విశాఖపట్నం: రహాదారి భద్రతా వారోత్సవాలు సంధర్భంగా పౌర గ్రంధాలయం, ద్వారక నగర్, విశాఖపట్నంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వరరావు, ఉపరవాణా కమీషనర్, విశ్రాంత ఆర్.టి.ఓ ఎ.ఎచ్.ఖాన్, మోటారు వాహనముల తనిఖీదారులు ఎ.ఎస్.గణేష్ రెడ్డి, ఎ.ఐ.టి.యు.సి. ఆటోయూనియన్ ప్రెసిడెంట్ వామన మూర్తి, సత్యనారాయణ, గోవింద్, రెహమాన్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డి.టి.సి డాక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రహదారి ప్రమాదాలలో ద్విచాక్ర వాహనములు మొదట స్థానంలోను, లారీలు రెండవ స్థానంలోను, ఆటోలు మూడవ స్థానంలోను ఉన్నవి. మద్యం సేవించి వాహనములు నడుపరాదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించరాదు అతి వేగం ప్రమాదకరం కాబట్టి ప్రయాణీకులను ఉన్న లేకున్నా వేగంగా వెళ్ళకూడదని తెలిపారు.

ప్రతి నెల 50 మంది తగ్గకుండా ఆటో డ్రైవర్లకు శిక్షణ తరగతులు నిర్వహించబడునని తెలియజేశారు.

అన్ని ఆటోలలో డ్రైవర్ సీటు వెనుక భాగంలో ప్రయాణీకులందరికి కనిపించేటట్లుగా ఈ క్రింద ఈ క్రింది అంశాలు ప్రదర్శనకు పెట్టాలి. 1) డ్రైవర్ పేరు 2) డ్రైవర్ ఫొటో 3) డ్రైవింగు లైసెన్సు నెంబరు 4) లైసెన్సు కాపీ 5) డ్రైవర్ అడ్రస్సు 6) డ్రైవరు ఫోను నెంబరు ఈ స్కూలు విద్యార్ధులను తీసుకొను వెళ్ళు ఆటో వివరములు ఆయా స్కూలు యాజమాన్యం దగ్గర ఉండాలి. బస్సు లేదా ఆటో డ్రైవర్ లేదా ఓనరుల వద్ద వాహనము తాలుకా రికార్డు డిజిటల్ లేదా పేపరు రూపంగా రికార్డు అందుబాటులో ఉండాలి. ఈ వాహనాలలో కూడా డైవరు పేరు లైసెన్సు, ఫొటో, అడ్రసు, ఫోను నెంబరు మొదలగు వివరములు వెనుక కోర్చొన్న వారికి కనిపించేలా అతికించాలని తెలిపారు. మోటారు వాహనముల తనిఖీదారులు ప్రధాన జంక్షన్ల మద్దిలపాలెం, అక్కయ్యపాలెం తదితర ప్రాంతాలలో వద్ద ప్లే కార్డులతో వాహనదారులందరకు అవగాహన కల్పించారు. రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా మోటారు వాహనముల తనిఖీదారులను ప్రత్యేక బృందాలుగా ఏర్పాడి రిఫ్లేటివ్ టేపులను వాహనములకు వెనుక వైపు అతికించడమైనది.

# విద్యార్ధులకు కావలసిన అన్ని మౌలిక వసతులను కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ కె భాస్కర్



విశాఖపట్నం: జిల్లాలో గల అన్ని పాఠశాలలలో విద్యార్థులకు వారికి కావలసిన అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ కె భాస్కర్ సంబంధిత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ చాంబర్లో డీఈవో, సర్వ శిక్ష అభియాన్ పి ఓ, ఇంటర్మీడియట్, ఒకేషనల్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో గల మొత్తం పాఠశాలల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని పాఠశాలలలోను ఏపీ ఫైబర్ నెట్ కనెక్షన్ ఇవ్వాలని, బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ , జిల్లా పరిషత్తు, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మోడల్, ఎయిడెడ్, మున్సిపాలిటీ పాఠశాలలలో డిజిటల్ తరగతులను పెట్టాలన్నారు. అదేవిధంగా వర్చువల్ క్లాస్ రూమ్ లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి అన్ని పాఠశాలలలోను సక్రమంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ పథకానికి సంబంధించి పెండింగ్ లేకుండా బిల్ పేమెంట్ చేయాలన్నారు. పాఠశాలలలో కిచెన్‌షెడ్లు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు సంబంధిత పనులన్నింటినీ మార్చి 31వ తేదీ లోపల పూర్తి చేయాలన్నారు కిచెన్ షెడ్లలో వంటకు కట్టెలను వాడకుండా గ్యాస్ సిలిండర్ మాత్రమే వాడాలి అన్నారు. అవసరమైతే అదనపు సిలిండర్ ను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. అక్షయపాత్ర, ఇస్కాన్, నవ సంస్థల నుండి భోజనం కొన్ని పాఠశాలలకు అందజేస్తున్నవారి నుంచి ఎటువంటి కంప్లైంట్స్ రాకుండా చూడాలన్నారు. పాఠశాలలలో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ పథకం కింద చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పాఠశాలలలో, కళాశాలలలో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలన్నారు. ఇక నుండి స్కూల్స్ ప్రరంభమయ్యే రోజునే పాఠ్య పుస్తకాలను, యూనిఫామ్‌లను అందజేయాలన్నారు. వేసవి సెలవులకు ముందుగానే విద్యార్థుల యూనిఫామ్ కొలతలను తీసుకొని కుట్టించాలన్నారు. పాఠ్య పుస్తకాలతో పాటు రోజువారీ టైం టేబుల్ డైరీ, రిపోర్టును విద్యార్థులకు ఇవ్వాలన్నారు. అన్ని పాఠశాలలలోను అదనపు గదులు, లైబ్రరీ, ల్యాబ్, ఫర్నిచర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్‌లో ప్రవీణ్యం కల్పించడానికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వరరెడ్డి, సర్వ శిక్ష అభియాన్ పిఓ సన్యాసి రావు, జిల్లా విద్య ఒకేషనల్ అధికారి, ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ నగేష్ కుమార్ పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం పవన్‌తోనే సాధ్యం

● జనసైనికులను ఒకే తాటిపై నడిపిస్తా ● పార్టీ బాధ్యతలు నెరవేరుస్తా
జనసేన విశాఖ పార్లమెంటరీ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. బొగ్గు శ్రీను



విశాఖపట్నంః జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనపై ఉన్న నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలు నెరవేర్చేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని డా. బొగ్గు శ్రీను పేర్కొన్నారు. జనసేన విశాఖ పార్లమెంటరీ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన బొగ్గు శ్రీనుకు మిత్రమండలి నుండి, జనసైనికుల నుండి హర్షా తిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. తమ ప్రియతమ నేత సేవలను గుర్తించి పవన్ కల్యాణ్ పార్లమెంటరీలో స్దానం కల్పించడాన్ని బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు అధినేత పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. బొగ్గు శ్రీను మాట్లాడుతూ జనసైనికులను ఒకేతాటిపై నడిపిస్తూ పార్టీ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేయగలవాడినని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను చిన్నతనం నుండి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలందిస్తున్నానని, ఏనాడూ పదవులనాశించకుండా పలు పార్టీలలో కీలక బాధ్యతలు చేపట్టానని తెలియజేశారు. రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రశ్నించేందుకే ఏర్పాటైన జనసేన పార్టీలో అధినేత సిద్ధాంతాలకు ఆకర్షితుడనై పార్టీలో చేరానని, పార్టీలో చేరిన నాటి నుండి అధినేత పవన్ ఆశయాలకు అనుగుణంగా పని చేశానని, జనసేన సభ్యత్వ నమోదులో విశాఖ జిల్లాలోనే మొదటి స్థానంలో నమోదు కార్యక్రమాన్ని తమ మిత్రమండలి సభ్యులు చేపట్టాలని ఆయన తెలియజేశారు. పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించడంతో తాను మరింత బాధ్యతాయుతంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయగలనని హామీ ఇచ్చారు. ప్రస్తుత కాలంలో రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ సంక్షోభంలో అధికార, ప్రతిపక్ష నాయకులు పదవుల కోసమే వెంపర్లాడుతున్నారే తప్ప సామాన్య ప్రజానీకం గురించి పట్టించుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలంటే అధినేత పవన్ కల్యాణ్ అధికారం చేపట్టాలని, అందుకు ప్రతీ ఒక్క జనసైనికుడు శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని డా. బొగ్గు శ్రీను సూచించారు.

# బాబు మాటలకు, చేతలకు పొంతనలేదు

రాష్ట్రంలో నిధులు లేవంటూనే కోట్లాది ప్రాజెక్టులు - పథకాల పేరుతో రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారు
వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ




విశాఖపట్నం : గత వారం రోజులుగా శాసనసభ సమావేశాలులో ముఖ్యమంత్రి ప్రసంగాలు పర నింద ఆత్మ స్తుతి కనిపిస్తోందని వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఏపీ సీఎం చంద్రబాబు ప్రసంగంపై విమర్శించారు. స్థానిక నగర పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మాటలకు, పొంతనకు సంబంధం లేకుండా పోతోందని ఎద్దేవా చేశారు. ఆయన ప్రసంగం వలన జనాలకు ఉపయోగ పడేది ఏం ఉండటం లేదన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రం దివాళా తెసే పరిస్థితి కల్పించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి 2 లక్షల 50 వేల కోట్లు అప్పు ఉంది. కొత్తగా ముఖ్యమంత్రిలో అభద్రతా, పొగరు కనిపిస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ప్రతిపక్ష నేతను దున్నగా సంబోధించడం ఏమిటి? అని విమర్శించారు. ఢిల్లీలో ధర్నా ప్రజా సొమ్ముతో చేస్తున్నారు. నాలుగున్నర సంవత్సరాలు బీజేపీతో కాపురం చేసి ఇప్పుడు పోరాటం అంటున్నారు. రాష్ట్రంలో పరిపాలన పడకేసింది. ఎన్‌టిపిసి సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. డ్వాక్రా మహిళలకు చెక్కుల పేరుతో మోసం చేస్తున్నారని విమర్శించారు. వోక్స్ వాగన్ విషయంలో సీబీఐ విచారణ చేశాం మీకు తెలియదా? అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బ్రాండిక్స్ ద్వారా 20 వేల మందికి ఉపాధి కల్పించామన్నారు. అది మా చిత్త శుద్ధి అని తెలిపారు. శాసనసభ ఔన్యత్యాన్ని మంట గలుపుతున్నారన్నారు. ఓటాన్ బడ్జెట్ కేంద్రం పెడితే వ్యతిరేకించిన చంద్రబాబు ఇప్పుడు అసెంబ్లీలో ఓటాన్ బడ్జెట్ ఎలా ప్రవేశ పెట్టారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆదాయం పెరగలేదు, కానీ బడ్జెట్ కేటాయింపులు మాత్రం పెంచారు.. మరి నిధులు ఎలా ఇస్తారు? నాపై చేసిన ఆరోపణలను నిరూపించే దమ్ము ఉందా.. కాపులను రిజర్వేషన్ పెంచే బిల్లు ప్రజలను మోసం చెయ్యడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఎలా నమ్మాలి... ఓబీసీ 10 కోటాలో కాపులకు 5 శాతం ఎలా జరుగుతుంది? మంజునాధన్ కమిటీ రిపోర్ట్ ఏమైంది? బాబుది అంతా మోసమేనని బొత్స తీవ్రంగా విమర్శించారు. శాసన సభలో బిల్లు పాస్ అయితే సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం ఉండేది.. కానీ ఈ బిల్లులు చూస్తుంటే భాద అనిపిస్తోందని విచారించారు.

## 23/42 కోట్లు : ఆధార్-పాన్ అనుసంధానం

దిల్లీ: కేవలం 23 కోట్ల మందే పాన్ కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేశారని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఛైర్మన్ సుశీల్ చంద్ర వెల్లడించారు. దేశంలో 42 కోట్ల మందికి పాన్ కార్డులు జారీ చేయగా అందులో సగమే అనుసంధానం కావడం గమనార్హం. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి సుప్రీం కోర్టు 2019, మార్చి 31ని తుది గడువుగా ప్రకటించిన సంగతి తెలిసిందే.

పాన్‌తో ఆధార్ అనుసంధానం వల్ల నకిలీ కార్డుల గురించి తెలుస్తుంది. అనుసంధానం చేయని కార్డులను మేం తొలగించొచ్చు. పాన్‌తో ఆధార్ అనుసంధానిస్తే పాన్.. బ్యాంక్ ఖాతాతో అనుసంధానం అవుతుంది. అప్పుడు పన్నుల శాఖ వ్యక్తుల కొనుగోలు పద్ధతులను సులభంగా గమనించగలదు. అలాగే అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుస్తుంది అని చంద్ర అన్నారు.

ఆదాయపు పన్ను చట్టంలోని 139 ఏఏ(2) సెక్షన్ ప్రకారం 2017, జులై 1లోపు పాన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఆధార్‌తో అనుసంధానం చేయాలి. ఈ ఏడాది 6.31 కోట్ల రిటర్నులు దాఖలు కాగా అందులో 5.44 లక్షల మంది పాతవారేనని సుశీల్ చంద్ర తెలిపారు. ఇప్పటి వరకు 95 లక్షల కొత్త పన్ను చెల్లింపు దారులను శాఖ పరిధిలోకి తీసుకొచ్చామని వెల్లడించారు. పన్ను రేట్లు తగ్గిస్తే పన్నులు చెల్లించే వారి సంఖ్య పెరుగుతుందన్న వాదనను ఆయన తోసిపుచ్చారు. వేర్వేరు విధానాల ద్వారా పన్నులు చెల్లించని చాలామందిని గుర్తించామన్నారు. అలా గుర్తించిన వారికి 21 రోజుల్లోపు జవాబు ఇవ్వాలని సమాచారం ఇస్తున్నామని చంద్ర తెలిపారు.

విదేశాల నుంచి నగదు పొందిన వారు, లక్షలు పెట్టి ఆస్తులు కొన్నవారికి ఆ సమాచారం చూపించి దానికి సమాధానం ఏంటని ప్రశ్నిస్తున్నామని చంద్ర తెలిపారు. 125 కోట్లకు పైగా జనాభా, 7.5 శాతం వృద్ధిరేటు ఉన్న దేశంలో కోటికి పైగా సంపాదిస్తున్నట్టు దాఖలైన రిటర్నులు కేవలం 1.5 లక్షలేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తులు కొనుగోలు చేస్తూ పన్ను కట్టని వారికి శిక్షలు తప్పవన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు శుభవార్త

అమరావతి: అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రూ.10వేల లోపు డిపాజిట్లు ఉన్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వమే పరిహారం చెల్లించాలని నిర్ణయిం చింది. ఈ డిపాజిట్లను తిరిగి చెల్లించేందుకు రూ.250 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

అగ్రిగోల్డ్ వద్ద రూ.10వేల లోపు డిపాజిట్ చేసిన బాధితులకు తొలుత చెల్లింపులు చేసేందుకుగాను ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పర్యవేక్షణలో జిల్లాస్థాయి కమిటీల ద్వారా చెల్లింపులు చేయాలని ప్రభుత్వం తన ఆదేశాల్లో పేర్కొంది. దేశ వ్యాప్తంగా 32లక్షల మంది నుంచి అగ్రిగోల్డ్ సంస్థ రూ.6,380 కోట్లు డిపాజిట్ల రూపంలో సేకరించింది. ఇందులో ఏపీలోనే 10లక్షలకు పైగా డిపాజిటర్లు ఉంటారని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇందులో రూ.10వేల లోపు డిపాజిట్ చేసిన మదుపుదారులు 3.5లక్షలు ఉన్నారని సీఐడీ దర్యాప్తులో వెల్లడైంది.

దీంతో పాటు రూ.500 కోట్ల మేర అగ్రిగోల్డ్ సంస్థ వివిధ బ్యాంకులను మోసగించినట్లు దర్యాప్తులో తేలింది. అగ్రిగోల్డ్ జారీ చేసిన చెల్లని చెక్కుల విలువ రూ.700కోట్లు మేర ఉంటుందని విచారణలో వెల్లడైంది. అగ్రిగోల్డ్ ఆస్తులను జప్తు చేసి వేలం వేసేందుకు మరింత సమయం పట్టే అవకాశమున్నందున ముందుగా చిన్న మొత్తంలో డిపాజిట్లను తిరిగి చెల్లించాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి
భారత ప్రభుత్వము

ఆరోగ్యకరమైన భవిష్యత్తుకై పురుగు రహిత పిల్లలు

24 కోట్లు కంటే ఎక్కువ మంది పిల్లలు మరియు కౌమార దశలోని వారికి పేగులో పురుగులు తీసేసేందుకు ట్యాబ్లెట్లు ఇవ్వబడును

మీకు తెలుసా!
పురుగులు మీ పిల్లలను క్రింది వాటికి దారి తీస్తుంది

రక్తహీనత | లోపములు | నీరసం | అలసత్వం మరియు అనారోగ్యం

జాతీయ
పేగులో పురుగురహిత దినోత్సవము

రోజున 1-19 సంవత్సరముల లోపు పిల్లలందరూ మరియు కౌమార దశలోని వారికి ఉచితముగా స్కూళ్లు/అంగన్‌వాడీ కేంద్రాల్లో పురుగులు నిర్మూలించు మందు ఇవ్వబడును.

8 ఫిబ్రవరి 2019



davp 17102/13/0078/1819

పురుగుల నిర్మూలనకు తోడుగా పురుగుల వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లు తగ్గించేందుకు చేయాల్సిన పనులు

మీ పరిసరాలను పరశు భ్రంగా ఉంచండి
జోళ్ళు ధరించండి
ప్రదేశాల్లో బహిరంగ మల మూత్ర విసర్జన చేయకండి. ఎల్లపుడూ టాయిలెట్‌ను వినియోగించండి
మీ చేతులను ముఖ్యంగా తినేముందు మరియు టాయిలెట్‌ను వినియోగించిన తర్వాత సబ్బుతో కడుక్కోండి
పండ్లు మరియు కూరగాయలు పరిశుభ్రమైన నీటితో కడగండి
తినే వస్తువులను కప్పి ఉంచండి
పరిశుభ్రమైన నీటిని త్రాగండి
గోళ్ళను శుభ్రంగా మరియు చిన్నగా ఉంచుకోండి.

మరింత సమాచారము కొరకు మీ దగ్గరలోని ఎఎన్ఎమ్/ఆషా/అంగన్‌వాడీ కార్యకర్త/పాఠశాల ఉపాధ్యాయుడిని సంప్రదించండి

www.mohfw.nic.in | www.mygov.in www.pmindia.gov.in | YouTube mohfwindia @MoHFW_INDIA

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com